నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 336 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 23 ఆదివారం,ఫిబ్రవరి,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## బీసీ జాగృతి సేన మహబూబ్‌నగర్ నియోజకవర్గం అభ్యర్థిగా వెంకటేష్ యాదవ్



నారాయణపేట, ఫిబ్రవరి 22, ( నగర నిజం ):2028అసెంబ్లీ ఎన్నికలలోబిసి జాగృతి సేనతరపున మహబూబ్ నగర్ నియజకవర్గంస్వతంత్ర ఏమ్మెల్యే అభ్యర్థిగా మద్దూరు మండలవాసివెంకటేష్ యాదవ్ ను ప్రకటించారు. హైదరాబాద్ బిసి భవన్ లో నేడు ప్రకటించిన బిసి జాగృతి సేన వ్యవస్థాపక అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్, త్వరలో వనపర్తి, నారాయణపేట్, నాగర్‌కర్నూల్, గద్వాల్ నియోజకవర్గాల అభ్యర్థులను కూడా ప్రకటిస్తామని తెలిపారు, వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ... మహబూబ్ నగర్ నియోజకవర్గం లో పర్యటించి అన్ని గ్రామాలలో రాజకీయ చైతన్యకార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

## ప్రభుత్వ చెరువులను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి : సిపిఐ డిమాండ్

• తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రికి వినతి



నారాయణపేట,ఫిబ్రవరి 22, (నగరనిజం): నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని దాదాపు 35 ఎకరాల వరకు చెరువు కలదు అన్నారు. మరికల్ గ్రామంలోని ధర్మన్న కుంట చెరువు,కనకల చెరువు తోపాటు తోలబండ సర్వే నంబర్లు 757, 212,215, సర్వే నంబర్లో గల కొంతమంది టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇట్టి భూములను వారి వారి పేర్ల మీద కబ్జా చేసుకొని నాలా అనుమతులు కూడా తీసుకోవడం జరిగిందని సిపిఐ నారాయణపేట జిల్లా కార్యవర్గ సభ్యులు పి.వెంకటేష్ తెలిపారు. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఇట్టి విషయంపై ఎమ్మార్వో ఇరిగేషన్ శాఖ అధికారులు సీసీ గార్లకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదన్నారు. ఇట్టి భూములపై పూర్తిస్థాయిలో సర్వే చేయించాలని కోరుతున్నాం. ఇట్టి భూములలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు అక్రమంగా ఇండ్లను నిర్మాణం చేసుకోవడం జరిగిందన్నారు. ఇట్టి విషయంపై అధికారులపై చర్యలు తీసుకొని వారిపై క్రిమినల్ కేసులు చేయాలని కోరుతున్నాం. కబ్జా చేసిన వారిపై ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని, అక్రమ నిర్మాణాలను తొలగించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డిని కోరారు.

## 23,24వ తేదీల్లో అనంతపద్మనాభ స్వామి ఆలయాన్ని

### మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ను ఆహ్వానించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 22 నగరనిజం : కొత్తూరు మండలంలోని పెంజర్ల లోని ఫిబ్రవరి 23 24వ తేదీల్లో స్వయంభు అనంతపద్మనాభ స్వామి ఆలయాన్ని వేడుకలకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆహ్వానించిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి, కొత్తూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జె సుదర్శన్ గౌడ్, ఆహ్వానించారు. .ఆలయ కమిటీ చైర్మన్ బెజవాడ అనిత రెడ్డి ఆధ్వర్యంలో స్వయంభు అనంతపద్మనాభ స్వామి ఆలయాన్ని పునర్నిర్మించామని చెప్పారు.ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమానికి గ్రామస్తులు గ్రామ పెద్దలు వివిధ గ్రామాల నుంచి భారీ ఎత్తున వచ్చే విజయ చేయాలని తెలిపారు.

## 24న పెంజర్ల అనంత పద్మనాభ స్వామి ఆలయానికి ప్రముఖులు స్పీకర్ మంత్రులు రాక



**షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 22 నగర నిజం కొత్తూరు మండలంలో పెంజర్ల స్వయంభు అనంత పద్మనాభ స్వామి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా నేటి నుంచి పూజా కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. ఐతే 24వ తేదీన అనంత పద్మనాభ స్వామి ఆలయానికి ముఖ్య అతిథులుగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్,ప్రకాష్ గౌడ్,మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాప్ రెడ్డి,అంజయ్య యాదవ్ హాజరవుతున్నట్లు మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు.**

## బీసీ నేతలతో సీఎం రేవంత్ రెడ్డి

• బిసి కులగననపై సమావేశం





నారాయణపేట,ఫిబ్రవరి 22, (నగరనిజం): హైదరాబాద్‌లో ప్రజాభవన్ లో బీసీ నేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సమావేశమయ్యారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ , మంత్రులు పొన్నం ప్రభాకర్, మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి మరియు పలువురు బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ముఖ్యనేతలు ఈ భేటీలో పాల్గొన్నారు. బీసీ కులగణన, 42 శాతం బీసీ రిజర్వేషన్ల అంశంపై చర్చించారు.

## క్రీడలు శరీర ధారుఢ్యానికి దోహదపడతాయి

• పేట మున్సిపల్ కమిషనర్ భోగేశ్వరులు



నారాయణపేట, ఫిబ్రవరి 22, :క్రీడలు శరీర దారుఢ్యానికి దోహదపడి మానసిక ఉల్లాసాన్ని కల్పిస్తాయని నారాయణపేట మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు అన్నారు. స్థానిక మినీ స్టేడియం మైదానంలో కర్ణ ఫ్రెండ్స్ లోకల్ బాయ్స్ ఆధ్వర్యంలో ఫ్రెండ్స్ ప్రీమియర్ లీగ్ సీజన్ 2 క్రికెట్ పోటీలు శనివారం ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర రావు హాజరు అయి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మానసిక ఉల్లాసాన్ని కల్పించుకునేందుకు క్రీడలలో పాల్గొని ఆటలు ఆడాలని అప్పుడే వారి శరీర దారుఢ్యం పెరిగి మానసిక ఉల్లాసం కలుగుతుందని ఆయన అన్నారు. ఇలాంటి క్రీడలకు యువత విద్యార్థి దశ నుండే ప్రోత్సహిస్తే ఎన్నో బహుమతులను సాధించవచ్చు అని ఆయన అన్నారు. అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులు కాకర్ల భీమయ్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ క్రికెట్ పోటీలలో యువత ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ నైపుణ్యాన్ని చూపిస్తున్నారని వారికి అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తానని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ టోర్నీ లో మొత్తం 7 జట్లు తల పడనున్నాయి అని ఇట్టి లీగ్ ను7 రోజుల పాటు అట్టహాసంగా నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ తో పాటు క్రీడాకారులు పట్టణ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మెదక్ రవాణా శాఖలో రాజ్యమేలుతున్న అవినీతి

• విధుల్లో అనధికార వ్యక్తులు అన్నింటా వారిదే పెత్తనం



హావేళ్ళి ఘణపూర్ మండలం/ ఫిబ్రవరి 22/నగరనిజం ప్రతినిధి : ఏజెంట్లు, అధికారులకు నడుమ మధ్యవర్తిత్వం వారి ద్వారానే డబ్బు వసూళ్లు తెలిసినా పట్టించుకోని మెదక్ జిల్లా ఆర్టిఏ ఉన్నతాధికారులు లైసెన్సుల జారీ ఏజెంట్ల వ్యవస్థను తక్షణమే రద్దు చేయాలని ఎమ్మార్పీఎస్ కార్యనిర్వాహక మెదక్ జిల్లా అధ్యక్షులు అస్త్రగళ్ల బాలరాజ్ అధ్యక్షులు. ఎంఎస్ఎఫ్ నాయకులు సంజీవులు ప్రశాంత్ ప్రభాకర్ శేఖర్ నర్సింలు మీడియాతో అన్నారు. గత 15 సంవత్సరాల నుండి రవాణా శాఖలో అంతులేని అవినీతి రాజ్యమేలుతోంది. పట్టించుకునే నాధుడే కరువయ్యారు ప్రైవేట్ వ్యక్తులే అధికారులుగా చలామణి అవుతూ విధులు నిర్వర్తిస్తున్న తీరు విస్తుగొల్పుతోంది. వారి చేతుల్లోనే కీలక ఫైళ్లు, లాగిన్ ఐడీ, పాస్ వర్డ్ కూడా ఉండటం ఇందుకు నిదర్శం. రవాణా శాఖలో కొందరు అధికారులు బినామీ వ్యక్తులను నియమిం చుకుని వారి ద్వారానే ఏజెంట్ల ద్వారా వసూళ్లకు పాల్పడుతున్నట్లు ప్రత్యక్ష సాక్షులు ఉన్నతమైన అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదన్నారు ఏళ్ల తరబడిగా ఈ అక్రమ లైసెన్స్ జారీ కొనసాగుతున్నప్పటికీ ఉన్నతాధికారులు దృష్టి సారించకపోవడంపై కమిషన్ల కక్కృతి కారణంగానే జాప్యం జరుగుతుందని అన్నారు ఆర్టిఏ బినామీ వారి కనుసన్నల్లోనే ఇదంతా ఇంత అవినీతి జరుగుతుంటే పట్టించకపోవడం కారణంగానే అనధికారికంగా బినామీ ఏజెంట్లు ఇచ్చే లైసెన్సుల ద్వారా నిరుద్యోగ జీవితాలు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు పోతున్న జిల్లా యంత్రాంగానికి పట్టింపు లేదన్నారు. పూర్తిగా లైసెన్సుల ఏజెంట్ల వ్యవస్థను రద్దు చేయాలని ఇప్పటికైనా గుర్తుతెలియని వారు లైసెన్స్ కార్యకపాలు నిర్వహిస్తున్న ప్రైవేట్ వ్యక్తులతో విధులు నిర్వహిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు.ఇకనైనా యువత తన డ్రైవింగ్ లైసెన్స్ విధానాల పట్ల తెలుసుకోవాలన్నారు. మెదక్ రవాణా శాఖ కార్యాలయాల్లో అవినీతిని అరికట్టేందుకు ప్రభుత్వం నిఘా ద్వారా ఎన్ని సంస్కరణలు తీసుకువస్తున్నా అధికారుల లంచాల వసూళ్ల పనితీరు మారడం లేదన్నారు అవినీతిని అంతకంతకూ ప్రోత్సహించే కార్యాలయ సిబ్బందిని గుర్తించాలన్నారు ఇకనైనా బినామీ ఏజెంట్ల వ్యవస్థను నియంత్రించకుంటే నకిలీ లైసెన్సుల ను గుర్తించకుంటే ముందు ముందు ఎన్నో ప్రమాదాలు పొంచి ఉన్నాయన్నారు.

## వేసవిలో ప్రజలకిబ్బంది లేకుండా మంచినీటి సరఫరా జరగాలి

• తుక్కుగూడ మున్సిపాలిటీ అధికారులను ఆదేశించిన మాజీ మంత్రి



మహేశ్వరం ఫిబ్రవరి 22 (నగరనిజం)ప్రజలకు ఇబ్బంది లేకుండా వేసవిలో నీటి సరఫరా జరిగేలా అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రరెడ్డి అధికారులను ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ కార్యాలయంలో ఆమె మున్సిపాలిటీ అధికారులతో సమావేశమయ్యారు. మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఆమె మున్సిపాలిటీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. వీలైనంత తొందరలో అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. ఎట్టి పరిస్థితిలో వేసవిలో నీటి ఎద్దడి లేకుండా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ వాణి రెడ్డి మేనేజర్ పర్వతాలు ఆర్ఐ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షాన భారత కమ్యూనిస్టు పార్టీ ముందుంటుంది

• మార్చి 11న తుక్కు గూడలో సిపిఐ జిల్లా స్థాయి సెమినార్

• రంగారెడ్డి జిల్లా సిపిఐ కార్యదర్శి పాలమాకుల జంగయ్య




మహేశ్వరం ఫిబ్రవరి 22 (నగరనిజం) : అధికారంలో ఉన్న లేకున్నా పేద ప్రజల పక్షాన పోరాడే పార్టీ కేవలం భారత కమ్యూనిస్టు పార్టీయేనని రంగారెడ్డి జిల్లా సిపిఐ కార్యదర్శి పాలమాకుల జంగయ్య పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ లక్ష్మీ గార్డెన్ లో మహేశ్వరం నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి బి దత్తు నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలు పన్ను రూపంలో చెల్లిస్తున్న డబ్బులు బడా కంపెనీలకు కేంద్రం కట్టబెడుతుందని వారు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేవలం కార్పొరేట్ సంస్థలకే వర్తిస్తుందని కానీ పేద ప్రజలకు ఈ బడ్జెట్ ఏమాత్రం ఉపయోగం లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు పథకాల్లో పూర్తిగా వైఫల్యం చెందిందని వారు ఆరోపించారు. పది ఎకరాల లోపు ఉన్న రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా తక్షణమే రైతుబంధును విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎక్కడ అన్యాయం జరిగిన పేదల పక్షాన ముందుండేది కేవలం ఎర్రజెండా భారత కమ్యూనిస్టు పార్టీనేనని ఆయన తెలిపారు. భూ పోరాటంలో భాగంగా తమపై కేసులు చేవెళ్ల అబ్దుల్లాపూర్ పోలీస్ స్టేషన్లలో ఉన్నాయని వారు తెలిపారు. తుక్కుగూడలో లక్ష్మీ గార్డెన్ లో మార్చి 11వ తేదీన సిపిఐ జిల్లాస్థాయి సెమినార్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రొఫెసర్ హరగోపాల్ ప్రముఖ జర్నలిస్టు పాశం యాదగిరి తదితరులు పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఆందోజు రవీంద్ర చారి రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు బాలాపూర్ మండల కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, కందుకూరు మండల కార్యదర్శి రాజు, తదితరులు పాల్గొన్నారు.

# శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



మహేశ్వరం ఫిబ్రవరి 22 (నగరనిజం)మహేశ్వరంలో అంగరంగ వైభవంగా జరుగుతున్నటువంటి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని వారి నివాసంలో కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మాజీ సర్పంచ్ స్వర్ణగంటి ఆనందం, దేవాలయ మాజీ చైర్మన్ లు నిమ్మగూడెం సుధీర్ గౌడ్, మునగపాటి నవీన్, దుద్దు కృష్ణ యాదవ్, కాడెమోని ప్రభాకర్, దయ్యాల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

- మహేశ్వరం విద్యుత్ అధికారి ఏఈ చక్రపాణి




మహేశ్వరం ఫిబ్రవరి 22 (నగరనిజం)విద్యుత్ లైన్ మరమ్మతుల కారణంగా నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మహేశ్వరం విద్యుత్ అధికారి ఏఈ చక్రపాణి ఒక ప్రకటనలో తెలిపారు. మంఖాల్ ఇండస్ట్రియల్ ఏరియా, రామ్ కి, ఫ్యాబ్సిటీ, జన్నాయిగూడ, తదితర ప్రాంతాల్లో ఉదయం పది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఆయన తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సంస్థ సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# డ్రగ్స్,మత్తు పానీయాలపై ఉక్కుపాదం మోపుదాం

- డ్రగ్స్ పైన ప్రతిజ్ఞ సాంగ్ షూటింగ్ ప్రారంభోత్సవం
- బ్రిలియంట్ కళాశాలలో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ
- చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి
- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి







ఆబ్దుల్లాపుర్మెట్ / ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 22 ( నగరనిజం ) : ఆబ్దుల్లాపుర్మెట్ మండల పరిధిలోని బ్రిలియంట్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాడు డింపుల్ డ్రీమ్స్ ,మంజుల ముదిరాజ్ ,సినీనిర్మాత పాండు ముదిరాజ్ ,శ్రీనివాస్ నేతృత్వంలో డ్రగ్స్ పైన ప్రతిజ్ఞ సాంగ్ షూటింగ్ ప్రారంభోత్సవంలో భాగంగా ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి హాజరై క్లాప్ కొట్టి సాంగ్ను ప్రారంభించారు.డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ...డ్రగ్స్, మత్తు పానీయాలపై ఉక్కుపాదం మోపుదామని ,చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డ్రగ్స్ నిర్మూలనపై ప్రత్యేక చర్యలు చేపట్టామని అన్నారు. డ్రగ్స్, మత్తు పానీయాల వాడకంపై కఠినమైన చర్యలు చేపట్టాలని పోలీస్ శాఖకి పూర్తి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. డ్రగ్స్ బారినపడి యువత జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. ఒకసారి జీవితం ఆగమైతే తిరిగి రాదన్నారు. గత ప్రభుత్వం నిర్వాకం వల్ల డ్రగ్స్ గ్రామాల్లోకి పాకిందని, గత ప్రభుత్వ పెద్దలు మరి ప్రోత్సహించారని గుర్తు చేశారు. గ్రామాల్లో యువత విద్యార్థులు ఇలాంటి మాదక ద్రవ్యాలపై వ్యతిరేకంగా చేపట్టాలని, సమాజంలో ఇలాంటి అలవాట్లపై పూర్తిగా నిషేధం విధించాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు యువత నాయకులతో కలిసి డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞ నిర్వహించి అనంతరం ర్యాలి నిర్వహించారు. డ్రగ్స్, మహమ్మారిని పారద్రోలుతామని విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ఒక పాట చిత్రీకరణలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ భాస్కర చారి, మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ బింగి దాసుగౌడ్, బ్యాంకు డైరెక్టర్,కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల రాజశేఖర్ రావు, మాజీ చైర్మన్ పండగల జయశ్రీ రాజు, వైస్ చైర్మన్ చామ సంపూర్ణ శేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు విద్యా విజయేందర్ రెడ్డి, కందాడ అనుపమ సుప్రసేనారెడ్డి, మండల మాజీ గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,కళాశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# విద్యుత్ సరఫరాలో అంతరాయం

- కందుకూరు విద్యుత్ అధికారి ఏఈ వేణుగోపాల్ రెడ్డి



కందుకూరు ఫిబ్రవరి, 22 (నగరనిజం) :నేడు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని కందుకూరు విద్యుత్ అధికారి ఏఈ వేణుగోపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కందుకూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో నూతన విద్యుత్ టవర్లు నిర్మిస్తున్న కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు. కందుకూరు పోలీస్ స్టేషన్ ఫీడర్, మఖాన్ ఫీడర్, దెబ్బడగూడ ఫీడర్, కందుకూరు అగ్రికల్చర్ ఫీడర్ కొత్తూరు, నక్కల బావి, తదితర ప్రాంతాల్లో ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఆయన తెలిపారు.

# -వలస కార్మికుల జీవితాలను పట్టించుకోని పాలకులు - ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి పానుగంటి పర్వతాలు

- కార్మికుల పక్షాన ఉద్యమాలు చేస్తామని ప్రకటన
- శంషాబాద్ ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం




రాజేంద్రనగర్, ఫిబ్రవరి 22(నగరనిజంప్రతినిధి):రాష్ట్రంలో ఐదేళ్లకోసారిప్రభుత్వాలు మారడం తప్ప వలస కార్మికుల జీవితాలను పాలకులు పట్టించుకోవడంలేదని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు విమర్శించారు. పాలకుల నిర్లక్ష్యంతో వలస కార్మికుల జీవితాలు అగమ్య గోచరంగా మారుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం నాడు రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో సంఘం జిల్లా అధ్యక్షుడు దాసరి ప్రసాద్ అధ్యక్షతన భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి మాట్లాడిన పానుగంటి పర్వతాలు....భవన నిర్మాణ కార్మికుల పట్ల ప్రభుత్వాలు అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని తూర్పారబట్టారు. పాలకుల సవతి ప్రేమతో వలస కార్మికుల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల నుండి వలస వస్తున్న వలస కార్మికులకు ఎలాంటి భద్రత లేకుండా పోయిందని పానుగంటి పర్వతాలు వాపోయారు. పనికి తగ్గ వేతనం ఇవ్వకుండా శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని ఆరోపించారు. భవన నిర్మాణ రంగంలో వేలాది సంఖ్యలో వలస కార్మికులు పనిచేస్తున్నప్పటికీ వారికి భద్రత కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు ఎలాంటి భద్రత సౌకర్యాలు కల్పించకుండా కార్పొరేట్ సంస్థలు వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని పానుగంటి పర్వతాలు ధ్వజమెత్తారు. కార్పొరేట్ సంస్థలు చట్టబద్ధంగా కార్మికులకు దక్కాల్సిన హక్కులను కాలరాస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు లేబర్ అడ్డాల వద్ద కార్మికులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు సాగించినప్పటికీ పాలకులు స్పందించడం లేదని పానుగంటి పర్వతాలు విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు భవన నిర్మాణ కార్మికులతో పాటు వలస కార్మికులకు అందేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

- బయోమెట్రిక్ విధానాన్ని రద్దు చేయాలి - జిల్లా అధ్యక్షుడు రామస్వామి



ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కే.రామస్వామి మాట్లాడుతూ.... భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు అమలు చేస్తున్న బయోమెట్రిక్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల కోసం అమలు చేస్తున్న బయోమెట్రిక్ విధానం వల్ల కార్మికులకు ఎలాంటి ఉపయోగం లేకుండా పోతుందని ఆపోయారు. బయోమెట్రిక్ విధానాన్ని అమలు చేస్తుండడం వల్ల వివిధ సందర్భాల్లో ప్రమాదాలకు గురైన కార్మికుల కుటుంబాలకు ఎలాంటి ఆర్థిక సాయం దక్కకుండా పోతోందని రామస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. బయోమెట్రిక్ విధానం అమలు కారణంగా సంబంధిత అధికారులు సాంకేతిక కారణాలను బూచిగా చూపుతూ కార్మికులకు దక్కాల్సిన ఫలాలను దక్కకుండా చేస్తున్నారని రామస్వామి ఆరోపించారు. ఈ నేపథ్యంలో కార్మికుల జీవితాలను దుర్భరం చేస్తున్న బయోమెట్రిక్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

- నిర్మాణ రంగా కార్మికులకు గుర్తింపు కార్డులు

**ఇవ్వాలి- సామిడి శేఖర్ రెడ్డి**

భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. భవన నిర్మాణ రంగంలో వేలాది మంది కార్మికులు పనిచేస్తున్నప్పటికీ వారికి ఎలాంటి గుర్తింపు లేకుండా పోతుందని వాపోయారు. మరోవైపు భవన నిర్మాణ కార్మికులకు అవగాహన సదస్సులు నిర్వహించడంలో సంబంధిత కార్మిక శాఖ అధికారులు ఘోరంగా వైఫల్యం చెందుతున్నారని సామిడి శేఖర్ రెడ్డి విమర్శించారు. కార్మిక శాఖ అధికారులు తక్షణమే స్పందించి కార్మికులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కన్య గారి నరసింహారెడ్డి మాట్లాడుతూ.... రంగారెడ్డి జిల్లాలో పవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని ప్రకటించారు. జిల్లా వ్యాప్తంగా కార్మిక సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా కార్మికులకు అన్యాయం జరిగితే వారికి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంది వెంకట్, కోశాధికారి కేతరాజు నరసింహ, జిల్లా కార్యదర్శి నర్రా గిరి , రాములు, బండి నరసింహ, జిల్లా రాజు, రామచంద్రయ్య, శ్రీనివాసులు, కృష్ణ, బొడ్డుపల్లి అశోక్, రాజు, రామచంద్రయ్య, శ్రీనివాస్, రాములు, మధు తదితర భవన నిర్మాణ కార్మిక సంఘం నేతలు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖలో నియమించబడిన జూనియర్ అసిస్టెంట్లకు శిక్షణ

- 6 వారాల శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా ఎస్పీ కే నారాయణరెడ్డి






వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22 నగర నిజం :పోలీస్ పరిపాలనలోని నైపుణ్యాలనుమెరుగుపరచుకునేలా శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి. జిల్లా ఎస్పీ శ్రీ కె.నారాయణ రెడ్డి అన్నారు.ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్‌ఫలితాల ద్వారా పోలీస్ శాఖలో నేరుగా నియమించబడిన జూనియర్ అసిస్టెంట్లకు తెలంగాణ పోలీస్ అకాడమీ, హైదరాబాద్‌లో 6 వారాల "బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్" నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణలో భాగంగా, శనివారం నాడు 71 మంది ట్రైనీ జూనియర్ అసిస్టెంట్ అధికారులు డీపీవో , వికారాబాద్‌ను సందర్శించి, డీపీవో లోని ఏ సెక్షన్, పే సెక్షన్, బడ్జెట్ సెక్షన్, ప్రజా వినతుల పరిష్కార విధానాలు మరియు వివిధ విభాగాల మధ్య సమన్వయం మొదలైన అంశాలపై అధికారులతో శిక్షణ పొందారు."బేసిక్ ఇండక్షన్ ట్రైనింగ్"కు వచ్చిన జూనియర్ అసిస్టెంట్ అధికారులతో జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, "పోలీస్ శాఖలో పరిపాలనా విభాగం కీలకమైనది. మీరు సాంకేతిక పరిజ్ఞానం, నూతన విధానాలను అవలంబించి, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పనిచేయాలి. పోలీస్ శాఖలో సేవలు అందించేందుకు నైతిక విలువలు, క్రమశిక్షణ, సమర్థత ఎంతో ముఖ్యం. పోలీస్ సిబ్బందికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే విధంగా, సత్వర సేవలు అందించేందుకు కృషి చేయాలి" అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ ఆరోగ్యాలపై కూడా ప్రత్యేక శ్రద్ధ పెట్టి, ప్రశాంతమైన వాతావరణంలో పనిచేసే విధంగా అలవాటు చేసుకోవాలని సూచించారు. అలాగే, ట్రైనీలు తమకు కలిగిన సందేహాలను అధికారులతో చర్చించి, పోలీస్ పరిపాలనలోని నైపుణ్యాలను మెరుగుపరచుకునేలా శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీ టి.వి. హనుమంత్ రావు, డీస్పీ భాస్కర్ , వికారాబాద్ ఏర్ డీస్పీ వీరేష్ , బి సెక్షన్ సూపరింటెండెంట్ మోహనప్ప, పే సెక్షన్ సూపరింటెండెంట్ మీర్జా జావిద్ బేగ్, ఆర్ ఐ డేవిడ్ విజయ్, ఆర్ఎస్ఐ లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా ఓబీసీ కార్యదర్శిగా నర్రా గిరి

- నర్రా గిరిని ఘనంగా సన్మానించిన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు





రాజేంద్రనగర్, ఫిబ్రవరి 22(నగరనిజం ప్రతినిధి):సీపీఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రాగిరి రంగారెడ్డి జిల్లా ఓబీసీ కార్యదర్శిగా ఎంపికయ్యారు. శనివారం నాడు రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ లో జరిగిన జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యవర్గ సమావేశం సందర్భంగా ఈ మేరకు నర్రా గిరిని ఓబీసీ జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా ఓబీసీ కార్యదర్శిగా ఎంపికైన నర్రాగిరిని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, జిల్లా అధ్యక్షులు కే రామస్వామి, ఓ బి సి జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, జిల్లా అధ్యక్షుడు ప్రసాద్ తదితర నేతలు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన నర్రాగిరి... తనను ఓబీసీ జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు నాయకులకు కృతజ్ఞతలు చెప్పారు. తనకు అప్పగించిన బాధ్యతలతో కార్మికుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు, ఏఐటీయూసీ శంషాబాద్ మండల కార్యదర్శి గిలక రాజు, ఓబిసి సంఘం కార్యవర్గ సభ్యుడు బండి నరసింహ, డిఓసి శంషాబాద్ మండల కార్యదర్శి నరేష్, శంషాబాద్ మండల సహాయ కార్యదర్శి ఎద్దుల శీను తదితరులు పాల్గొన్నారు.

# జీవో 111 నుండి విముక్తి కల్పించండి

## - బీజేపీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్ -

- జీవో 111 తో శంషాబాద్ తో పాటు రంగారెడ్డి జిల్లా లో అభివృద్ధి అడుగంటిందని ఆవేదన
- రియల్ రంగం కుప్పకూలడంతో నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారన్న పరమేష్ గౌడ్




రాజేంద్రనగర్, ఫిబ్రవరి 22(నగరనిజం ప్రతినిధి):అభివృద్ధికి ఆటంకంగా మారిన జీవో 111 నుండి శంషాబాద్ తో పాటు రంగారెడ్డి జిల్లాకు విముక్తి కల్పించాలని భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జీవో 111 నిబంధనల కారణంగా హైదరాబాద్ కు కూతవేటు దూరంలో ఉన్న శంషాబాద్ తో పాటు రంగారెడ్డి జిల్లాలో అభివృద్ధి అన్నది దీపం చుట్టూ చీకటిలా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ వద్ద అంతర్జాతీయ విమానాశ్రయం, ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం జరిగినప్పటికీ శంషాబాద్ పరిసర ప్రాంతాల్లో ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని పరమేష్ గౌడ్ వాపోయారు. జీవో 111 నిబంధనల కారణంగా శంషాబాద్ మున్సిపాలిటీ, మండలంతో పాటు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 84 గ్రామాల్లో భూముల ధరలు పడిపోయాయని పరమేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. శంషాబాద్ తో పాటు రంగారెడ్డి జిల్లాలోని పొరుగున ఉన్న ప్రాంతాల్లో భూములకు మంచి డిమాండ్ ఉన్నప్పటికీ జీవో 111 నిబంధనలో ఫలితంగా ఇక్కడ భూముల ధరల పరిస్థితి అమ్మబోతే అడవి కొనబోతే కొరివిలా తయారైందని ఆయన వాపోయారు. ఐదేళ్లకోసారి ఎన్నికల సమయంలో అధికారంలోకి వస్తే జీవో 111 నిబంధనలను ఎత్తివేస్తామని అటు బీఆర్ఎస్, ఇటు కాంగ్రెస్ పార్టీలు ప్రజలకు బూటకపు హామీలు ఇచ్చి మోసం చేశాయని కొండా పరమేష్ గౌడ్ విమర్శించారు. జీవో 111 నిబంధనల కారణంగా శంషాబాద్ పరిధిలో ఎలాంటి నిర్మాణాలకు అనుమతులు లేకపోవడంతో ఇక్కడ ఎలాంటి అభివృద్ధి జరగలేదని చెప్పారు. దీనికి తోడు శంషాబాద్ తో పాటు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా రియల్ రంగం కుదేలవడంతో నిరుద్యోగుల పరిస్థితి పుండు మీద కారం చల్లినట్లుగా తయారైందని కొండా పరమేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. జీవో 111 నిబంధనలకు తోడు రియల్ రంగం పూర్తిగా కుదేలవడంతో ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్న ఎందరో నిరుద్యోగులు రోడ్డున పడ్డారని వాపోయారు. అదేవిధంగా రియల్ రంగాన్ని నమ్ముకొని అప్పులు చేసి పెట్టుబడులు పెట్టిన చాలామంది పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైందని పరమేష్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో శంషాబాద్ తో పాటు రంగారెడ్డి జిల్లా అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని తక్షణమే జీవో 111 నిబంధనల నుండి ఈ ప్రాంతాలకు విముక్తి కల్పించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా జీవో 111 నిబంధనలను ఎత్తివేసి శంషాబాద్ ప్రాంతంలో అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని కొండ పరమేష్ గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మరోవైపు నిరుద్యోగులు, రియల్ వ్యాపారుల దయనీయ స్థితిని గుర్తించి కుదేలైన రియల్ రంగం అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# ఉమ్మడి మెదక్ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు ఖాయం

- న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్



మెదక్ ఫిబ్రవరి 22 (నగరనిజం న్యూస్ )ఉమ్మడి మెదక్ జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు ఖాయమనీ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ అన్నారు.శనివారం ఉమ్మడి మెదక్ జిల్లా, ఉమ్మడి మెదక్ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మెదక్, నిజాంబాద్, అదిలాబాద్, కరీంనగర్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు కొరకై విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. వివిధ గ్రామాల్లో మాజీ సర్పంచులు, మాజీ కౌన్సిలర్లు, ప్రముఖ నాయకులు, యువ నేతలు, పట్టబద్రులు, టీచర్లు కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని పట్టభద్రుల మరియు టీచర్ల సంక్షేమం కోసం ఉపయోగించుట కొనకై కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం గుల్షన్ క్లబ్ వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలో ఇందిరా గాంధీ గెలుపుకు నాంది పలికిన పలు గ్రామాల్లో పర్యటన చేస్తూ ఉంటే పట్టభద్రుల యొక్క స్వాగతం, నాయకుల యొక్క స్వాగతం, ఉమ్మడి మెదక్ , నిజాంబాద్,అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గారి ఘన విజయానికి సంకేతాలు ఇస్తున్నాయన్నారు. గ్రాడ్యుయేట్ల యొక్క భవిష్యత్తుకు బంగారు బాట చూపుతున్న విధంగా అనిపించిందని తెలియజేస్తూ, ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ రెండవ సంఖ్యపై ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా మెదక్ కాంటెస్టెడ్ ఎంపీ జి సాయ గౌడ్, మెదక్ ఎంఆర్పిఎస్ అధ్యక్షులు కొలుపుల రత్నయ్య మాదిగ, మాజీ సర్పంచులు వెంక గౌడ్, గుట్ట కిందిపల్లి లక్ష్మణ్ యాదవ్, మెదక్ జిల్లా ఇన్చార్జ్ మంగ మోహన్ గౌడ్, యువ నాయకులు జయరాజ్, ఆంజనేయులు, సాయిబాబా గౌడ్ మరియు పట్టబద్రులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా, అస్థిత్వం అవార్డుల ప్రదానం




హైదరాబాద్ ఫిబ్రవరి 22 (నగరనిజం న్యూస్ ) అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా, అస్థిత్వం సామాజిక సేవా సంస్థ 9వ రాష్ట్ర స్థాయి అవార్డులను రవీంద్ర భారతిలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రదానం చేసింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఇంగ్లీష్ డిపార్ట్‌మెంట్ డీన్ డాక్టర్ రాణి రంజిత మాధురి ముఖ్య అతిథిగా, సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ పి. జ్యోతి రాజా, కె. రమా దేవి గౌరవ అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సమాజంలోని వివిధ రంగాలలో పనిచేస్తున్న వ్యక్తులను అభినందించి సత్కరించారు

**అస్థిత్వం రాష్ట్ర అవార్డులు 2025 :అవార్డు గ్రహీతలు :**

ఉత్తమ గీత రచయిత– లెక్కల మల్లా రెడ్డి ("నా పల్లె చిన్న పోయింది" వీడియో గీతం, సమర్పణ : ఈతరం భారతం క్రియేషన్స్, నిర్మాణ దర్శకత్వం : భోగా నాగభూషణం),2. ఉత్తమ సంగీత దర్శకులు– నామ్‌దేవ్ గుజ్జే,3. ఉత్తమ గాయకులు – దేవత సుధాకర్ ("నా పల్లె చిన్న పోయింది" వీడియో గీతం, సమర్పణ : ఈతరం భారతం క్రియేషన్స్, నిర్మాణ దర్శకత్వం: భోగా నాగభూషణం),4. ఉత్తమ జర్నలిస్ట్– వేలూరి వెంకటేశన్,5. ఉత్తమ ఎన్జీఓ– సయోధ్య శ్రీమతి వేములపాటి మృదుల,6. ఉత్తమ ఎన్జీవో–శ్రామిక్ విజ్ఞాన కేంద్రం డాక్టర్. కె. శివ బాబు, డాక్టర్. ఎ విజయలక్ష్మి,7. ఉత్తమ సామాజిక కార్యకర్త– డా.దుబాసి ప్రతిభ,8. ఉత్తమ సామాజిక కార్యకర్త– జాదవ్ సందీప్ నాయక్,9. డాక్టర్ దివిటి అంజనీ దేవి( తెలుగు సాహిత్య పరిశోధన ),10. సురేష్ గుప్తా (పర్యావరణవేత్త),11. హెచ్ సి ఎస్ రంగయ్య (పర్యావరణవేత్త),12. పి. సుధీర్ కుమార్( పర్యావరణవేత్త) విద్యారంగం:13 వి. రాజేశ్వర శర్మ,14. శ్రీమతి గుమ్మడి ఈశ్వరి,15. ఉత్తమ వార్తా ఛానెల్ ప్రజ్వలా దేవి సెట్టిషార్ట్ ఫిల్మ్ కేటగిరీ :16. 'నీ కోసమే' దర్శకులు– ఉజ్జేజ్ సపహారంపుల్ లెంగ్త్ మూవీ కేటగిరీ :17. 'శరపంజరం' దర్శకులు– నవీన్ కుమార్ గట్టు,18. 'జోరుగ హుషారుగా' దర్శకులు– పూజారి అను ప్రసాద్.లకు అవార్డులను అందజేశారు. ఎంతో సందడిగా జరిగిన అస్థిత్వం రాష్ట్రస్థాయి పురస్కారాల ప్రదాన కార్యక్రమంలో ముఖ్యఅతిథి డాక్టర్ కె రాణి రజిత మాధురి మాట్లాడుతూ వివిధ రంగాల్లో అంకితభావంతో పనిచేస్తున్న వారిని గుర్తించి సత్కరించి ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. అస్థిత్వం వ్యవస్థాపకులు చింతలూరి మంజుల గౌర్ మాట్లాడుతూ తాము ప్రతి ఏటా అంతర్జాతీయ మాతృభాష దినోత్సవ సందర్భంగా వివిధ రంగాల్లో కృషిచేసి ఇతరులకు ఆదర్శంగా నిలచిన వ్యక్తులను గుర్తించి రాష్ట్రస్థాయిలో పురస్కారాలను అందిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అస్థిత్వం కార్య నిర్వాహక వర్గం సభ్యులు కృష్ణవేణి, నసీమా, శ్ర ఉష, అంజుమ్, భవాని, మనీష్, కృష్ణ, కళ్యాణ్ లు పాల్గొన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తి నియంత్రణకు కృషి చేయండి

- రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్యకు ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ వినతి పత్రం



హైదరాబాద్ ఫిబ్రవరి 22 (నగరనిజంన్యూస్) : మైక్రాన్స్ తో సంబంధం లేకుండా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులను దేశవ్యాప్తంగా బ్యాన్ అయ్యేలా రాజ్యసభలో ప్రస్తావించాలని కోరుతూ శనివారం హైదరాబాద్ విద్యానగర్లో రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్యను "ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ " వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీ హెచ్ రంగయ్య, కౌన్సిల్ ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ గిద్దా శ్రీనివాస నాయుడులు కలిసి వినతి పత్రం సమర్పించారు.పర్యావరణ సమతుల్యత రోజురోజుకు దిగజారిపోతోంది. తన, తనవారి జీవిత మనుగడకోసం పర్యావరణ పరిరక్షణను బలోపేతం చేసుకోవాల్సిన వ్యక్తులు నిరంతరం ప్రకృతి నాశనాన్ని కొనసాగిస్తున్నారు. దీనితో నిరంతరం ఎదురవుతున్న అనేక అనర్థాలను మనం చూస్తూనే ఉన్నాము. గడచిన కొన్ని దశాబ్దాలుగా జరిగిన ప్రకృతి హననం ప్రకృతిని ఆరాధించే, సంస్కృతిని ప్రాణంగా భావించే మన దేశ ఔన్నత్యాన్ని తలదించుకునేలా చేస్తోంది. మన పురాణాలు, ఇతిహాసాలు, గ్రంథాలు సైతం మన ప్రకృతి ఆరాధనీయతను తెలియ జెస్తుంటాయని మనవి చేస్తున్నాము. ప్రకృతి పరిరక్షణ మన దేశ ఆత్మ. అలాంటి దేశంలో కాలుష్యం భారీ స్థాయిలో పేరుకుపోతోంది. నియంత్రణ కొరవడి దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య కోరల్లో విలవిల్లాడుతోంది. అలాంటి ఢీల్లీ గాయానికి చికిత్స చేసుకోవడం మానుకొని మరికొన్ని నగరాలను, పట్టణాలతోపాటు మొత్తం దేశాన్నే కాలుష్య మహమ్మారికి తాకట్టు పెట్టే పరిస్థితి సృష్టిస్తున్నాము. ఈ కాలుష్యాలకు తొలివరుసలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిలుస్తోందని మేధావులతోపాటు మా సంస్థ భావిస్తోంది. ఇప్పటికే ఈ ప్లాస్టిక్ వ్యర్ధాలు రాసులు, దిబ్బలుగా గ్రామాలను, నగరాలను మింగేస్తున్నాయి. పోగుపడ్డ ఈ ప్లాస్టిక్ నుంచి ప్రత్యక్షంగా పరోక్షంగా అనేక అనర్ధాలు తలెత్తుతున్నాయి. ఆహార అన్వేషణలో పశువులు, జంతువులు, పక్షులు తిని మృత్యువాత పడుతున్నాయి. భూమిలో కరగని, కలవని ప్లాస్టిక్ నైజంతో భూగర్భం సహజత్వాన్ని కోల్పోవడం, భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయి. ప్రతి నిత్యం ప్లాస్టిక్ మైక్రో కణాలు 2లక్షల మేర మానవ శరీరం లోకి చొరబడుతున్నాయానే పరిశోధనలు భావి తరాలను ఆందోళనకు గురించేస్తున్నాయి. 2028లో అంతర్జాతీయ పర్యావరణ సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇస్తున్నదాని గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ గారు వెల్లడించిన నేపథ్యంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులు, వాడకాన్ని తక్షణమే ఆపాల్సిన అవసరముంది. నిన్న మొన్నటివరకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయ మార్గాలు లేని పరిస్థితుల్లో కేంద్ర రక్షణ సంస్థ అయిన "డీ ఆర్ డీ ఓ " బయో డిగ్రేడబుల్ ప్లాస్టిక్ ఫార్ములా కనిపెట్టిన విషయం మీకు గుర్తు చేస్తున్నాము. బయో డిగ్రేడబుల్ ప్లాస్టిక్ ఉత్పత్తులతో మన దేశ రైతుకు మేలు జరుగుతుంది. ఏటా 55లక్షల టన్నుల పెట్రో ప్లాస్టిక్ వ్యర్థాలు పోగుపడుతున్నా దానిలో అతి కొద్ది శాతం మాత్రమే పునరుత్పత్తి కోసం సేకరిస్తున్నారు. కేవలం 3, 4 నెలల్లో భూమిలో కలిసిపోయే స్వభావమున్న బయో డిగ్రేడబుల్ ప్లాస్టిక్ అందుబాటులోకి తెచ్చేందుకు, వాడేందుకు గాను ప్రస్తుతమున్న పెట్రో ఆధారిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను ఎలాంటి మైక్రాన్ ల కొలమానం లేకుండా దేశంలో నిషేధం విధించేలా కృషి చేయాలని మీకు విజ్ఞప్తి చేస్తున్నాము. నిజానికి అది కేంద్ర ప్రభుత్వ తొలి బాధ్యత కూడా. ఎందుకంటే "%షీశీజూ% –33" సదస్సు విజయవంతం కావాలంటే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఆనవాలు కనిపించకూడదు. ఇప్పటికే మనదేశం కాలుష్య దేశాల్లో 3వ స్థానంతో ఉంటూ సభ్య ప్రపంచం ముందు చిన్నబోయేలా చేసింది. %జశీజూ% సదస్సు విజయానికి శ్రీకారంలా. .. కేంద్రం తన బాధ్యత ఎరిగేలా పెద్దల సభలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదానికి గొంతు విప్పాలని కోరుతున్నాము. "పోగాకు చుట్ట కాలుస్తూ"... గుప్పులుగా పొగ వస్తుందని కేకలు వేస్తున్న చందంగా కేంద్రం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ లాంటి నిర్వాకాలు పట్టించుకోకుండా చేస్తున్న స్వచ్ఛభారత్ నినాదం జనంలో ఎగతాలిగా మారే ప్రమాదముంది. ఇవాళ అతి చిన్న వయసులో అనేక మంది చిన్నారులు అనేక రుగ్మతలతో బతుకీడుస్తున్నారు.వాటి కారకాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు కూడా ఒకటన్న విషయం ప్రభుత్వాలకు తెలియంది కాదు. ఈ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల పూర్తిగా మన డబ్బు ఆవిరి కావడం తప్ప మరో ఉపయోగం ఉండదు. అదే బయో డిగ్రేడబుల్ ప్లాస్టిక్ ఉత్పత్తులతో మన దేశ రైతుకు, రైతు కూలీకి మేలు జరుగుతుంది. ప్రజల్లో అవగాహన రావాలి అని ప్రభుత్వాలు, ప్రభుత్వాలే ఉత్పత్తులు కట్టడి చెయ్యొచ్చుకదా అని పరస్పర నిందారోపణలకు తావులేకుండా కేంద్ర ప్రభుత్వం ఒక బలమైన నిర్ణయం తీసుకొనేందుకు మీ ఉద్యమ భావజాలానికి విజ్ఞప్తి చేస్తున్నాము. సామాజిక పరిపుష్టి కోసం దశాబ్దాలుగా ఒక బలమైన సామాజిక ఉద్యమం నడిపిన మీలాంటి గొప్ప వ్యక్తుల, నేతలతోనే ఈ సింగిల్ యూజ్ నిషేధం కల నెరవేరుతుందని ఆశిస్తున్నాము. ....అని వినతిపత్రంలో కౌన్సిల్ నాయకులు వివరించారు.

# సైబర్ సెక్యూరిటీ సైబర్ ఫ్రాడ్స్ ఆన్లైన్ మోసాలపై రెడ్ క్రాస్ సొసైటీ అవగాహన కార్యక్రమాలు



హైదరాబాద్ ఫిబ్రవరి 22 (నగరనిజం న్యూస్ ) : సైబర్ నేరాలకి గురి కాని వారు లేరు అంటే అతిశయోక్తి కాదు గత కొంతకాలంగా ఎన్నో వేల కోట్ల రూపాయలు ఈ సైబర్ నేరగాళ్ల దాడిలో కోల్పోతున్నారు దీని యొక్క ఆవశ్యకతను గుర్తించి మరియు సైబర్ సెక్యూరిటీ సైబర్ ఫ్రాడ్స్ ఆన్లైన్ మోసాలు జరుగుతున్న ఈ అత్యవసర తరుణంలో మొన్న జరిగినటువంటి షీల్డ్ 2025 ప్రోగ్రాం సెమినార్ కి తెలంగాణ సీఎం శ్రీ రేవంత్ రెడ్డి పిలుపుమేరకు ముఖ్యఅతిథిగా రెడ్ క్రాస్ సొసైటీ హైదరాబాద్ జిల్లా చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి హాజరైనారు. రెడ్ క్రాస్ సొసైటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ జిల్లా శాఖ మరియు కన్స్యూమర్ కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా ఈ సైబర్ నేరాలను అరికట్టడానికి అవగాహన సదస్సులను ఏర్పాటు చేయడానికి పూనుకొని మీ సైబర్ నేరాల పైన విశ్లేషణ చేసి ఒక పుస్తకాన్ని రూపొందించి అనుభవజ్ఞులైన ట్రైనర్స్ తో రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను చేపట్టడానికి రెడ్ క్రాస్ సొసైటీ ముందుకు వచ్చనది. ఈ మేరకు ట్రాఫిక్ జాయింట్ డిసిపి రాందాస్ నాయక్ ను ఆఫ్ ఇండియా హైదరాబాద్ శాఖ చైర్మన్ మామిడి భీమ్ రెడ్డి , ప్రముఖ కవి రచయిత వ్యక్తిత్వ వికాస ట్రైనర్ అందె శ్రీధర్ రెడ్డి , CCI Organizing Secretary సత్యనారాయణ రెడ్డి , సీసీఐ సెక్రెటరీ నరసింహారెడ్డి , సీసీఐ మెంబర్ అయూబ్ ఖాన్ , సీసీఐ మెంబర్స్ ప్రవీణ కలిసి వారికి విజ్ఞాపన పత్రము అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ జాయింట్ డిసిపి రాందాస్ నాయక్ తన వంతు సహకారం పూర్తి సహకారం అందిస్తానని అదేవిధంగా రెడ్ క్రాస్ సొసైటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ శాఖ చేస్తున్నటువంటి సహాయ కార్యక్రమాలని అభినందించారు.

# మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాల్సిందే

- మల్ రెడ్డి రంగారెడ్డి సేవలను కాంగ్రెస్ అధిష్టానం గుర్తించాలి
- మంత్రి పదవి కేటాయిస్తే... జిల్లా మరింత అభివృద్ధి చెందుతుంది
- మంత్రి వర్గంలోకి తీసుకోని జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలి
- పట్నం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేదిరే సికిందర్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 22 ( నగరనిజం ) : ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి కేటాయించాల్సిందేనని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేదిరే సికిందర్ రెడ్డి కాంగ్రెస్ అధిష్ఠానాన్ని కోరారు. ఈ సందర్భంగా శనివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... మల్ రెడ్డి మంత్రి పదవికి అన్ని విధాలా అర్హుడని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అభివృద్ధి పూర్తిగా వెనక పడిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం హైదరాబాద్ నగరానికి కూత వేటు దూరంలో ఉన్న అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోకపోవడం సిగ్గు చేటన్నారు. ఇబ్రహీంపట్నం అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డితోనే సాధ్యమని తెలిపారు. అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న మల్ రెడ్డి రంగారెడ్డి సేవలను గుర్తించి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. గతంలో రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పనిచేసి ప్రజల మన్ననలు పొందారని గుర్తు చేశారు. ఇబ్రహీంపట్నంలో అత్యధిక మెజారిటీతో ప్రజలు మల్ రెడ్డి రంగారెడ్డిని గెలిపించారని గుర్తు చేశారు. రంగారెడ్డి జిల్లా నుండి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి కేటాయించి జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆలోచించి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రిగా అవకాశం కల్పించాలని వారు అధిష్ఠానాన్ని కోరారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని అత్యధిక మెజారిటీతో మల్ రెడ్డి రంగారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారని, మంత్రి పదవి కేటాహిస్తే జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందని ఆయన కాంగ్రెస్ అధిష్ఠానాన్ని కోరారు. త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో మల్ రెడ్డి రంగారెడ్డికి తప్పకుండా మంత్రివర్గంలో చోటు దక్కితుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. 15 ఏళ్లుగా అధికారం లేకున్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్నారని తెలిపారు. మల్ రెడ్డికి మంత్రి పదవి కేటాయిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి పట్టు ఉంటుందన్నారు. మల్ రెడ్డికి తప్పకుండా మంత్రి వర్గంలో చోటు దక్కుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ం

# కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు తీరని ద్రోహం

- ఎస్సీ, ఎస్టీ సంక్షేమ నిధుల దుర్వినియోగం
- దళితులకు ఇచ్చిన హామీలను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- డబుల్ ఇంజిన్ సర్కారుతోనే ఎస్సీ, ఎస్టీలకు సమన్యాయం
- కాంగ్రెస్ ప్రభుత్వంపై మండి పడ్డ బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ ఫైర్



హైదరాబాద్ ఫిబ్రవరి 22 (నగరనిజం న్యూస్ ): ప్రస్తుత కాంగ్రెస్ గత బి .అర్ .ఎస్ ప్రభుత్వాలు ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధికి పెద్ద పెద్ద హామీలు ఇచ్చి, పాలనలో మాత్రం పూర్తిగా విఫలమయ్యాయని బిజెపి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్. కుమార్ విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో ఎస్సీ, ఎస్టీలపై జరిగిన అన్యాయాన్ని బహిర్గతం చేస్తూ నేడొక ప్రకటన విడుదల చేశారు.బీఆర్ఎస్ హయాంలో ఎస్సీ, ఎస్టీలకు తీవ్ర అన్యాయం..ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ రద్దు2014లో అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పూర్తిగా తగ్గించి, ఉన్న నిధులను దారిమళ్లించారు. 2020-21లో కేటాయించిన రూ.16,534 కోట్లలో కేవలం రూ.11,884 కోట్లు మాత్రమే వినియోగించారు (71.87%). 2023-24లో రూ. 36,750 కోట్లలో కేవలం రూ. 19,648 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు (53.47%). విద్య, ఉపాధికి కేటాయించాల్సిన నిధులు సరైన విధంగా వినియోగించలేదన్నారు.

**దళితబంధు మోసం:**

తెలంగాణ రాష్ట్రంలో 17 లక్షల దళిత కుటుంబాలకు హామీ ఇచ్చినా, కేవలం 1.73 లక్షల మందిని మాత్రమే ఎంపిక చేశారు. మొత్తం రూ. 83,850 కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా, కేవలం రూ. 9,894 కోట్లు మాత్రమే మంజూరు చేశారు. తొలుత కొంతమందికి ఇచ్చి ప్రచారం చేసుకుని, తర్వాత పూర్తిగా ఆపేశారు.

**చదువు, ఉపాధికి గండిపెట్టిన బీఆర్ఎస్..**

2023-24లో ఎస్సీ విద్యార్థులకు రూ. 15,233 కోట్లు కేటాయిస్తే, కేవలం రూ. 10,396 కోట్లు ఖర్చు చేశారు. వేలాది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఇంకా స్కాలర్‌షిప్ కోసం ఎదురుచూస్తూనే ఉన్నారు. గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్ల నిధులు పూర్తిగా వెచ్చించలేదని పేర్కొన్నారు.

**కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు తీరని ద్రోహం:**

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చినా అమలు చేయడం లేదు. దళితబంధును పూర్తిగా నిలిపివేసి, కొత్తగా ఎవరికీ మంజూరు చేయడం లేదు. విద్య, ఉపాధి సంక్షేమ నిధులను గందరగోళంలో పడేశారు.

**రైతుబంధు ఎస్సీ, ఎస్టీ రైతులకు అన్యాయం:**

ఎస్సీ, ఎస్టీ రైతులకు 2024-25 బడ్జెట్‌లో కేవలం రూ. 17,056 కోట్లు కేటాయించారు, ఇప్పటివరకు ఖర్చు చేసింది శూన్యం. చిన్న రైతులకు తక్కువ నిధులు, పెద్ద రైతులకు ఎక్కువ మంజూరు చేస్తున్నారు.

**ఎస్సీలపై పెరుగుతున్న అణచివేత**

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వ్యతిరేకించిన ఎస్సీ యువతపై అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గం. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గాలపై దాడులు, అక్రమ అరెస్టులు పెరిగాయి.

**బిజెపి అధికారంలోకి వస్తేనే ఎస్సీ, ఎస్టీలకు న్యాయం**

ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ పునరుద్ధరణ జరిగి ప్రతి రూపాయి ఖర్చు ఖచ్చితంగా సంక్షేమానికి వినియోగించడం జరుగుతుంది. రాష్ట్రంలోని అన్ని దళిత కుటుంబాలకు సమానంగా ప్రభుత్వ పథకాలు అందుతాయి. విద్య, ఉపాధికి ప్రత్యేక ప్యాకేజీతో వెనుకబడిన వర్గాల విద్యార్థులకు సంక్షేమం కోసం ఖర్చు చేయడం జరుగుతుంది. గురుకులాలు, స్కాలర్‌షిప్‌లు, రుణ మాఫీ పథకాలను సమర్థవంతంగా అమలయ్యే అవకాశం ఉంది. ఎస్సీ, ఎస్టీ రైతులకు ప్రత్యేక రాయితీలు, సబ్సిడీలు అందుతాయి.దళితుల సంక్షేమం అనేది నరేంద్ర మోదీ ప్రభుత్వానికి కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలు కాదు, అది మాకు కట్టుబాటు. నరేంద్ర మోదీ ప్రభుత్వంలోనే దేశ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరుగుతోందని, అదేవిధంగా రానున్న కాలంలో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ఎస్. కుమార్ అన్నారు.

# ఐఎన్‌టియుసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా కాస నర్సింహా యాదవ్



మేడ్చల్ ఫిబ్రవరి 22 (నగరనిజం న్యూస్) : ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు డా" గొంగళ్ళ సంజీవ రెడ్డి నాయకత్వం లో మరియు అల్ ఇండియా ఐ ఎన్ టి యు సి సీనియర్ సెక్రటరీ రాంబాగ్ .ప్రకాష్ గౌడ్ సమక్షంలో ఐ ఎన్ టి యు సి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సమావేశం లో నూతన కమిటీ లోకి కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ ప్రాంతానికి చెందిన కూకట్ పల్లి నియోజకవర్గం ఐ ఎన్ టి యు సి అధ్యక్షులుగా ఉన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాస నర్సింహా యాదవ్ ని నూతనంగా ఐ ఎన్ టి యు సి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా నియమిస్తు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఐ ఎన్ టి యు సి ప్రెసిడెంట్ కూన భరత్ గౌడ్ నియామకం పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాస నర్సింహా యాదవ్ మాట్లాడుతు రాంబాగ్ ప్రకాష్ గౌడ్ గారికి,కూన భరత్ గౌడ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ మరియు కార్మిక విభాగం బలోపేతం చేస్తు జిల్లా లో ఉన్న పరిశ్రామిక రంగం లో పని చేస్తున్న అర్హులైన కార్మికుల కు వారి సామాజిక న్యాయం, సమస్యలపై పోరాడతానని అలాగే సంఘటిత, అసంఘటిత కార్మికులు మరియు భవన మరియు ఇతర నిర్మాణ రంగ కార్మికుల కోసం ఉన్న ప్రభుత్వ పథకాలు ఇపించడం లో నా వంతు కృషి చేస్తానని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో కార్మిక నాయకులు కూన రవీందర్ గౌడ్, సప్పిడి భాస్కర్, ఎండీ నయీమ్, మైసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ మండల్ బిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా సిద్ధలూరు శ్రీనివాస్ నియామకం



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22 నగర నిజం :వికారాబాద్ మండల బిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా సిద్ధలూరు శ్రీనివాస్ నియమించబడ్డారు. వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తన నివాసంలో సిద్దులూర్ శ్రీనివాస్ ను బి ఆర్ స్ పార్టీ వికారాబాద్ మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు నియమించారు. ఎస్సీ సెల్ అధ్యక్షులు నియమించబడిన శ్రీనివాస్ కు అందరి సమక్షంలో శాలువా వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస మాట్లాడుతూ ముందుగా జై తెలంగాణ జై కేసీఆర్ జై బి ఆర్ స్ అని నినాదం చేసి వికారాబాద్ ఎస్సీ సెల్ అధ్యక్షులు నియమించిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నా పైన నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యతలు ఇచ్చిన మెతుకు ఆనంద్ కు బిఆర్ఎస్ ఎప్పటికీ రుణపడి ఉంటానని ఆయన అన్నారు . వికారాబాద్ మండలంలో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధికై ఎల్లవేళలా కృషి చేస్తానని రాబోయే పంచాయతి ఎన్నికలలోనూ పార్టీ గెలుపుకై కష్టపడి పని చేస్తానని శ్రీనివాస్ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల్ ప్రెసిడెంట్ మైపాల్ రెడ్డి, మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడాల అశోక్, మైనార్టీ అధ్యక్షుడు గాయాజుద్దీన్,సిద్దులూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సూనిల్ కుమార్, ప్రవీణ్, సునీల్, బాలరాజ్, షఫీద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# గోడౌన్‌లను ఆకస్మిక తనిఖీ చేసిన

## రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**ఖమ్మం :ఫిబ్రవరి 22,(నగర నిజం ప్రతినిధి ): మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల లోని గోడౌన్ లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఆకస్మికంగా తనకి చేశారు.ఈ సందర్భంగా ఆయన పలు రికార్డులను రిజిస్టర్ లను తనిఖీ చేశారు. అలాగే కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా లేదా అనే అంశంపై కూడా ఆయన సందర్భంగా ఆరా తీశారు గోడౌన్ లలో మిల్లర్లు అప్పగిస్తున్న సన్న బియ్యాన్ని నిల్వ చేస్తున్నారు ఈ సన్న బియ్యాన్ని పరిశీలించారు.**

# ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(ఏఐ) ఒక చారిత్రాత్మక విప్లవం

- ఐఏఎల్ స్టడీ సర్కిల్ లో వక్తలు





ఖమ్మం :ఫిబ్రవరి 22,(నగర నిజం ప్రతినిధి):ప్రపంచంలో నూతన వరవడి సృష్టిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఏఐతో న్యాయవ్యవస్థలో చారిత్రాత్మక విప్లవం రానుందని హైకోర్టు న్యాయవాది బిక్కా భగత్ సేన్, సీనియర్ న్యాయవాది గంటా విద్యాసాగర్ రెడ్డి వివరించారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఐఏఎల్ ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో డిపిఆర్సి భవనములో జరిగిన న్యాయవాదుల శిక్షణ శిబిరాన్ని ఖమ్మం జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి కె .ఉమాదేవి ప్రారంభ ఉపన్యాసం చేసి ఆరంభించారు. అనంతరం ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఏఐ పై హైకోర్టు న్యాయవాది బిక్కా భగత్ సేన్ బోధించగా, ఆర్ట్ ఆఫ్ క్రాస్ ఎగ్జామినేషన్ ఇన్ క్రిమినల్ కేసెస్ అను అంశాన్ని వరంగల్ కు చెందిన సీనియర్ న్యాయవాది గంటా విద్యాసాగర్ రెడ్డి బోధించారు. వారిరువురూ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న టెక్నాలజీతో న్యాయవాదులు పోటీ పడాలంటే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చాలా అవసరం అన్నారు. వృత్తి నైపుణ్యతను పెంచుకోవడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చాలా ఉపయోగపడుతుందన్నారు. న్యాయవాదులు దీనిని ఎలా ఉపయోగించుకోవాలో తెలుసుకోవాలన్నారు జూనియర్ న్యాయవాదులకు న్యాయవ్యవస్థలోని ప్రాథమిక దశ నుండి తుది వరకు అన్ని అంకాల లో ఇది ఉపయోగపడుతుందన్నారు. సీనియర్ న్యాయవాది గంటా విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు చట్టాలలో భారతీయ సాక్ష్య అధినియం బి.ఎన్.ఎ అతి ముఖ్యమైనది అన్నారు. కొత్తగా వచ్చిన ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి అనుకూలంగా ఈ చట్టాల్లో మార్పులు చేశారని తద్వారా నేరస్తులు తప్పించుకోవడానికి అవకాశం లేదన్నారు. గతంలో ఉన్న ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ 1872 స్థానంలో ఈ భారతీయ సాక్ష్య అధినియం ( బి ఎన్ ఎ) తీసుకొచ్చారని గతంతో పోలిస్తే ఇప్పుడు సమాజంలో చాలా మార్పులు వచ్చాయని, ముఖ్యంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లో చాలా మార్పులు వచ్చాయన్నారు. పాత చట్టం లోని లోసుగులను నేరస్తులు తమకు అనుకూలంగా మార్చుకొని బయటపడే వారన్నారు. కానీ ప్రస్తుత చట్టంలో అట్టి అవకాశానికి తావు లేదన్నారు. క్రాస్ ఎగ్జామినేషన్ అనేది ఒక్క రోజులో వచ్చే విద్య కాదన్నారు. అనునిత్యం సాధన చేయటం వలనే ఈ కళ వృద్ధి చెందుతుందనీ,లేనిపక్షంలో ఈ వృత్తిలో కొనసాగటం కష్టతరమవుతుందన్నారు. నూతన చట్టాల వలన న్యాయవాదులే కాదు పోలీసులు న్యాయమూర్తులు కూడా అనేక సవాళ్ళు ఎదుర్కొంటున్నారన్నారు సాధన చేస్తే తప్ప ఆ సవాళ్ళను అగధిమించబోరన్నారు అనునిత్యం అధ్యయనంతో పాటు సాధనతో సుస్థిరమైన న్యాయవ్యవస్థను సృష్టించవచ్చన్నారు ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి వెంపటి అపర్ణ ఎస్సీ ఎస్టీ కోర్టు న్యాయమూర్తి దేవినేని రామప్రసాద్ రావు,ఫ్యామిలీ కోర్ట్ న్యాయమూర్తి ఎం.అర్చన కుమారి మహిళా కోర్టు న్యాయమూర్తి వాసు కుల శ్రీనయ్య, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎం. కల్పన, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి బెక్కం రజిని తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ దుస్సా జనార్ధన్ ఖమ్మం బార్ కౌన్సిల్ ప్రెసిడెంట్ నేరెళ్ల శ్రీనివాస్ ఐ ఏ ఎల్ సీనియర్ నాయకులు పోట్ల మాధవరావు %శీ%రాష్ట్ర ఉపాధ్యక్షులు పెమ్మసాని పట్టాభి ఖమ్మం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్.కె లతీఫ్, ఓరుగంటి శేషగిరిరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుంకర సత్యనారాయణ, భాగం మాధవరావు, ఐఏఎల్ ఖమ్మం జిల్లా కార్యదర్శులు మేకల నవీన్ కుమార్ తేలప్రోలు వెంకట్రావు జిల్లా ఉపాధ్యక్షులు షేక్ హిమావలి కె ఉమామహేశ్వరరావు ప్రచార కార్యదర్శి జివి లక్ష్మీనారాయణ మహిళా కార్యదర్శి షేక్ నస్రీన్ కోశాధికారి కె.శరత్ బాబు మహిళా ప్రతినిధులు ఎం విజయ శాంత కత్తి శివకుమారి అరుణ తన్నీరు లలిత, స్పందన రెడ్డి ఐఏఎల్ జిల్లా నాయకులు ముమ్మడి సతీష్ ఎం రెడ్డయ్య పమ్మి రవి ఎండి పర్వేజ్ ఆర్ రాకేష్ కె వీరేందర్ టి మధు డి రాజు కె.ఎం రావు ఎస్ వి రమణ కె .చంద్రశేఖర్ వివేకానంద్ షేక్ హిమామ్ తదితరులు పాల్గొన్నారు.

## గుండె చికిత్స చేయించుకున్న నిరుపేద కుటుంబానికి బియ్యం మరియు నిత్యావసర సరుకులు అందించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా.సురేష్ నాయక్



ఖమ్మం :ఫిబ్రవరి 22,(నగర నిజం ప్రతినిధి ):ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం, నేలపట్ల గ్రామానికి చెందిన తాటికొండ.రేణుకు అనే మహిళ హృదయ సంభంధిత సమస్యను తెలుసుకొని ఆమెకు సహాయంగా భూక్య సురేష్ నాయక్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆమెను పరామర్శించి 50కిలోల బియ్యం మరియు నిత్యవసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో తాటికొండ రేణుక మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ద్వారా ఆమె శస్త్ర చికిత్సకి అవసరమైన 2.5లక్షలు సిఎం రిలీఫ్ ఫండ్ అందించినట్లు స్థానిక నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు హాఫీజుద్దీన్‌కొరివి వెంకటరత్నం టిపిసిసి అధికార ప్రతినిధి,ఆత్మ కమిటీ డైరెక్టర్ మంచ్య నాయక్ఎన్ పీ.చారి ఆత్మ కమిటీ డైరెక్టర్‌కళ్లెం శేషీ రెడ్డి బెల్లంకొండ కిరణ్ కుమార్ కొక్కిరేణి రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేణుక త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు.

# 3 వేల మంది భక్తులతో 3 లక్షల హనుమాన్ చాలీసా పారాయణం కు ఏర్పాట్లు



**ఖమ్మం :ఫిబ్రవరి 22,(నగర నిజం ప్రతినిధి):ఖమ్మం : శ్రీ స్తంబాద్రి ఆధ్యాత్మిక సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం చొప్పున మూడు లక్షల పారాయణం జరుగుతున్న కార్యక్రమం ఏర్పాట్లు స్థానిక పెవిలియన్ గ్రౌండ్స్లో ముమ్మరంగా జరిగాయి . సుమారుగా 3,000 మంది పైచిలుకు భక్తులు పాల్గొంటారని తెలిపారు . ఆదివారం ఉదయం 7:30 నిమిషాలకు ప్రారంభమవుతుందని తెలిపారు . ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అలాగే మిగతా ప్రాంతాలు కూడా ఇలాంటి కార్యక్రమం ఇంతవరకు కనివిని ఎరగని రీతిలో జరుగుతున్నారు . ఈ కార్యక్రమంలో వేములపల్లి వెంకటేశ్వరరావు , గన్నవరపు నాగేశ్వరరావు , లగడపాటి రామారావు , ప్రతాపని నరసింహారావు , కురువెల్ల జగన్మోహన్ రావు , సూరా విష్ణు , కొత్త వెంకట నారాయణ , గన్నవరపు ఆదినారాయణ , వెదులపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.**

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# టైక్వాండో అసోషియేషన్ ఆఫ్ సిద్దిపేట జిల్లా, గజ్వేల్ క్రీడాకారులు ప్రతిభ



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , ఫిబ్రవరి, 22,(నగరనిజం): గత వారం రోజుల క్రితం హైదరాబాద్ సరూర్ నగర్ స్టేడియంలో జరిగిన 8 వ రాష్ట్ర టైక్వాండో ఛాంపియన్షిప్ పోటీలో సిద్దిపేట జిల్లా గజ్వేల్ క్రీడాకారులు పది పథకాలు గెలిచారు. గెలిచిన క్రీడాకారులు గజ్వేల్ వాసులని సన్నిహితుల ద్వారా తెలవడంతో జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, నాచారం మాజీ డైరెక్టర్ చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి మాస్టర్ స్వామిని విద్యార్థులను గజ్వేల్ నియోజకవర్గం బి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి అభినందించారు. గజ్వేల్ క్రీడాకారులే ఈ ఛాంపియన్షిప్ లో ఒకటి గోల్డ్ మెడల్, ఒకటి సిల్వర్ మెడల్,ఎనిమిది బ్రోంజ్ మెడల్ సాధించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి వంటేరు ప్రతాప్ రెడ్డి టైక్వాండో జిల్లా అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, నాచారం గుట్ట మాజీ డైరెక్టర్ చంద్రారెడ్డి,ప్రధాన కార్యదర్శి మాస్టర్ స్వామి తో మాట్లాడుతూ టైక్వాండో సంస్థకు క్రీడాకారులకు సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. విద్యార్థులు బాల్య దశ నుండే క్రీడలు అలవాటు చేసుకోవాలనీ క్రమం తప్పకుండా సాధన చేస్తే విజయం తప్పక వస్తుందని అన్నారు. ఇలాగే సాధన చేస్తూ ఇంకా ఉన్నత స్థానాలకు చేరాలని అన్నారు. టైక్వాండో ద్వారా ఆరోగ్యం తో పాటు విద్య ఉద్యోగ రంగాలలో అవకాశాలను పొందేందుకు అవకాశాలుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాచారం టెంపుల్ మాజీ డైరెక్టర్ చంద్రారెడ్డి ,జాయింట్ సెక్రెటరీ కుంట సత్యం, ఉపాధ్యక్షులు పోయిల ఆంజనేయులు ,పాల్గొనడం జరిగింది

# ఎంపియుపిఎస్ ఆర్ అండ్ ఆర్ వన్ పాఠశాలకు ఫర్నిచర్ అందజేత

- అనంతోజ్ లాస్య (భార్గవి) శ్రీనివాస్





గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఫిబ్రవరి, 22,(నగర నిజం): ఎంపియుపిఎస్ ఆర్ అండ్ ఆర్ వన్ పాఠశాలకు బీరువా, ఫర్నిచర్, చైర్స్ అందజేత. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణం లోని ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ పాఠశాలలో ఇంతకు ముందు ఆరవ తరగతి వరకు చదువుకున్న అనంతోజ్ లాస్య (భార్గవి) శ్రీనివాస్ సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ తాను చదువుకున్న పాఠశాలకు ఏ విధంగానైనా సహాయం చెయ్యాలని అనుకోని జనవరి 26 నాడు పాఠశాలను సందర్శించి పాఠశాలలో ఉపాధ్యాయులకు బుక్స్, రిజిస్టర్ పెట్టుకోవడానికి క్లాస్ రూమ్ లలో ఫర్నిచర్స్ లేవని శనివారం బీరువా, 7 టేబుల్స్, ఏడు చైర్స్ అందివ్వడం జరిగింది. ప్రధానోపాధ్యాయుడు మహాదేవుని భాస్కర్ మాట్లాడుతు మేము పడుతున్న మా బాధలు చూసి ముందుకొచ్చి సహకరించిన లాస్య (భార్గవి) శ్రీనివాస్ కి చిరు సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కొక్కొండ శ్రీనివాస్ మాట్లాడుతూ మా గ్రామం మల్లన్న సాగర్ లో ముంపునకు గురికాక ముందు పాఠశాలలో ఉపాధ్యాయులకు విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలు ఉండేవి అని అన్నారు. ఇప్పుడున్న పాఠశాల ఎంతో విశాలంగా నిర్మించారు కానీ సౌకర్యాలు మాత్రం మర్చిపోయారని అన్నారు. ఈ స్కూల్లో సెవెంత్ వరకు ఉన్నా పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల విద్యార్థులు చాలా నష్టపోతున్నారని అన్నారు. ఇంక ఇద్దరు ఉపాధ్యాయుల్ని అందించాలని జిల్లా ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ని కోరుతున్నాము . ఈ స్కూల్లో చదువుకొని ఎంతోమంది విద్యార్థులు ఉన్నతంగా ఎదిగి మంచి ప్రయోజకులు అయినారు. మీరు కూడా పాఠశాలకు తోచిన సహాయం చేయడానికి ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మంజుల, ఆర్ రేణుక, ఎం ప్రభావతి, బి గీతా మాధురి, సిహెచ్ శ్వేత, శ్రీకరి, సిఅర్పి చంద్రశేఖర్, సిరిమిళ్ళ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్‌లో చికెన్ మేళ

- 70 డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద ఉడికినందున ఎలాంటి సమస్య ఉండదు
- సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి





గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఫిబ్రవరి 22,(నగర నిజం): గజ్వేల్ పట్టణంలో నిర్వహించిన చికెన్ మేళ లో భాగంగా తెలంగాణలో బర్డ్ ఫ్లూ కోళ్లకు సోకలేదని, ఎలాంటి అపోహలు లేకుండా ప్రజలు చికెన్ ని కోడిగుడ్లను వినియోగించవచ్చని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే డిసిసి అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి అన్నారు. శనివారం గజ్వేల్ లో వెంకాబ్ చికెన్ ఆధ్వర్యంలో చికెన్ మేలా నిర్వహించి ప్రజలకు వండిన చికెన్, ఉడికిన కోడిగుడ్లను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి పాల్గొని ప్రజలకు చికెన్ గుడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బర్డ్ ఫ్లూ వ్యాపించలేదన్నారు. 70 డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద ఉడకడం వల్ల చికెన్ గాని గుడ్లు గాని తింటే ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. ప్రజలకు చౌకగా దొరికే చక్కని పోషక విలువలున్న మాంసాహారం చికెన్ మాత్రమే అన్నారు. కాబట్టి ప్రజలంతా ఎలాంటి అపోహలు లేకుండా చికెన్ కోడిగుడ్ల వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడి పల్లి భాస్కర్, మాతాడి మహిపాల్ రెడ్డి, మాతాడి లక్ష్మారెడ్డి, ఉడెం శ్రీనివాస్ రెడ్డి,జంగం రమేష్ గౌడ్ ,నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# సమాజంలో విద్యార్థినీలు ధైర్యంగా నిలబడాలి

- మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని ఉమా హారతి









వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22 నగరనిజం:వికారాబాద్ జిల్లాలోని మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడవో పది సంవత్సరాల వేడుకలో భాగంగా వికారాబాద్ జిల్లాలోని అన్ని కేజీబీవీ పాఠశాలలలో నియోజకవర్గం లెవెల్ లో విద్యార్థులకు కబడ్డీ, కోకో ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. నియోజకవర్గం ప్రకారం కో కో మరియు కబడ్డీలో గెలుపొందిన విద్యార్థులకు వికారాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్( మహిళా శిశు సంక్షేమ శాఖ ఇన్చార్జి అధికారిని) శ్రీమతి ఉమా హారతి గారి చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని దారూర్ కేజీబీవీ పాఠశాలలో ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా వికారాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ ( మహిళా శిశు సంక్షేమ శాఖ ఇంచార్జి అధికారిని) శ్రీమతి ఉమా హారతి గారు హాజరు కావడం జరిగింది.కార్యక్రమం లో అసిస్టెంట్ కలెక్టర్ ( మహిళా శిశు సంక్షేమ శాఖ ఇంచార్జి అధికారిని )ఉమా హారతి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లోని ప్రతిభను గుర్తించి ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని అన్ని రంగాల్లో విద్యార్థులకు ప్రోత్సాహం కల్పించాలని అన్నారు. విద్యార్థులు తమ హక్కులను తెలుసుకొని తమ హక్కులను పొందుకొని జీవించాలని దృఢ సంకల్పంతో ప్రతి విద్యార్థి ఉండాలని అన్నారు, ఆత్మవిశ్వాసంతో విద్యార్థినిలు సమాజంలో ధైర్యంగా నిలబడాలని అన్నారు. చదువు తో పాటు క్రీడలు కూడ చాలా ముఖ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీవిద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు మహిళా సాధికారత బృందం పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం నియోజకవర్గం వారిగా నిర్వహించడం జరిగింది. పరిగి నియోజకవర్గం లోని దోమ, కొడంగల్ నియోజకవర్గంలోని కొడంగల్ మరియు బొమ్రాస్పేట్, తాండూర్ నియోజకవర్గంలోని యాలాల్ మరియు వికారాబాద్ నియోజకవర్గంలోని దారురు కేజీబీవీ పాఠశాలల్లో నిర్వహించడం జరిగింది.

# త్రివేణి సంఘమానికి క్యూ కడుగుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రజలు ప్రయాగ్ రాజ్ బాట పట్టిన సెలబ్రిటీలు

- కొత్తూరు, నందిగామ మండల తో పాటు శివారు ప్రాంతాల నుండి మహా కుంభమేళాకు తరలివెళ్లిన మాజీ ఎంపీపీ యం శివశంకర్ గౌడ్,













షాద్నగర్ ప్రతినిధి ఫిబ్రవరి 22 నగర నిజం: నందిగామ మండల పరిధిలోని చేగూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ సమక్షంలో త్రివేణి సంఘమానికి క్యూ కడుతున్నారు. మొదలుకొని సెలబ్రిటీల వరకు అంతా త్రివేణి సంఘంలో మునిగి పాప ప్రక్షాళన చేసుకోవాలని పరితపిస్తున్నారు.కుటుంబ సమేతంగా కొందరు....స్నేహితులతో కలిసి మరికొందరు వ్యయ ప్రయాసాలకు ఓర్చి మహా కుంభమేళాకు తరలి వెళ్తున్నారు. 140 ఏళ్లకు ఒకసారి వచ్చే మహా కుంభమేళా ప్రజల్లో ఆధ్యాత్మికతను వెల్లి విరిసేలా చేసింది. గుండెల నిండా భక్తి భావాన్ని నింపుకుంటున్న జనం.... చలో కుంభమేళాకు అంటూ త్రివేణి సంఘమానికి తరలి వెళ్తున్నారు. నేల ఈనిందా అన్నట్లు గా కోట్లాదిమంది భక్త జనం మహా కుంభమేళా కోసం ప్రయాగ్ రాజ్ బాట పడుతున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ జంట నగరాలతో పాటు రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం, కొత్తూరు నందిగామ ఉమ్మడి మండల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ మాట్లాడుతూ కుంభమేళాకు తరలి వెళ్తున్నారు. సొంత వాహనాల్లో రోడ్డు మార్గాన చలో ప్రయాగ్ రాజ్ అంటూ ఆధ్యాత్మిక యాత్ర చేపడుతున్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా సరే ప్రయాగ్ రాజ్ చేరుకొని త్రివేణి సంఘంలో మునిగి పాప ప్రక్షాళన చేసుకోవాలని జనం భావిస్తున్నారు. త్రివేణి సంఘంలో స్నానాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నందిగామ మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ, సిద్దాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శేఖర్ రెడ్డి, చేగుర్ మాజీ గీతా కార్మికుల సంఘం అధ్యక్షుడు ఎం రాజు గౌడ్, చేగుర్ రేషన్ డీలర్ ఎం శ్రీనివాస్ గౌడ్, అన్నారం నరసింహ గౌడ్, మాజీ మాజీ వార్డు సభ్యులు ఎం భాస్కర్ గౌడ్, పబ్బే రవితేజ, కాంగ్రెస్ నాయకులు ఎస్ శ్రీనివాస్ గౌడ్, నరేష్, వెంకట్ చారి, కొందరు రాజు గౌడ్, అన్నారం మహేష్ గౌడ్, కొత్తూరు రాజశేఖర్, డ్రైవర్ అశోక్, మీ దగ్గర గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పార్ట్ టైం ఆధ్యాపకులను ప్రభుత్వం ఆదుకోవాలి: టిజిఆప్ట

**డా. బి ఆర్ అంబెడ్కర్ తెలంగాణ సచివాలయం**



నగరనిజం ఫిబ్రవరి 22 తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనివర్సిటీలలో పనిచేస్తున్న 800 పార్ట్ టైం లెక్చరర్లకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకారం కాలంతో సంబంధం లేకుండా, క్లాస్ లతో సంబంధం లేకుండా కాంగ్రెస్ పార్టీ 2023 మేనిఫెస్టో ప్రకారం 50,000 జీతం 12 నెలలు ఇవ్వాలని /బేసిక్ పే /మినిమం టైం స్కేల్ ఇచ్చి రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులను ఆర్థికంగా ఆదుకోవాలని విద్యాశాఖ కార్యదర్శి డా. యోగిత రాణి ఐఏఎస్ ను తెలంగాణ అల్ యూనివర్సిటీ పార్ట్ టైం లెక్చరర్ల అసోసియేషన్ (టీజీ ఆప్ట) ప్రతినిధులు కోరడం జరిగింది. ఈ సందర్భంగా సెక్రటరీ స్పందిస్తూ.. ప్రభుత్వానికి నివేదించి మీ సమస్యలు పరిష్కారం చేసేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిజిఆప్ట వ్యవస్థాపక అధ్యక్షులు డా. బి రవీందర్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు డా. ఎస్. కిరణ్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎర్రం నాగేంద్రం, వైస్ ప్రెసిడెంట్ డా. మరపాల కుమార స్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ డా. పి.శ్రీలక్ష్మి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ లు డా. బిక్షమయ్య,డా. మంచాల లింగస్వామి, సైఫాబాద్ కళాశాల అధ్యక్షులు డా. టి శేఖర్ గౌడ్, ఉపాధ్యక్షులు డా.ఎస్ వెంకట్, డా. కాటేపాగ యుగంధర్, డా. జి శ్రీనివాసులు, డా ఏడు కొండలు, డా.కంచి రాజేష్ , డా.మహేష్ , డా.భీమ్ రావు, డా. పల్లవి, డా. రాము, డా. ఎర్రోళ్ల లక్ష్మణ్, డా విఠల్, డా. మాధవి, డా. మహతి, డా. శ్రీ వైష్ణవ వేణుగోపాల్, డా. వవిల్ల కుమారస్వామి, డా రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# ధన్వాడ బాలుర ఉన్నత పాఠశాలకు ప్రింటర్ వితరణ



నారాయణపేట ఫిబ్రవరి 22,(నగర నిజం ): ప్రారంభమైన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల ధన్వాడ కాంప్లెక్స్ సమావేశంలో పాల్గన్న రాకాసుల గుట్ట ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ మరియు తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అనపటి మల్లిఖార్జున్ ధన్వాడ బాలుర ఉన్నత పాఠశాలకు రూ.లు. 20000/- విలువైన ప్రింటర్ మరియు పేపర్ బండిల్స్ ను పాఠశాల హెడ్మాస్టర్ నరసింహ చారి కి వితరణ చేయడం జరిగింది.ఈ వితరణ కార్యక్రమంలో మండల విద్యాధికారిణి గాయత్రి , పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కొండాపూర్ కాంప్లెక్స్ శంకరయ్య , తపస్ దన్వాడ మండల అధ్యక్షులు సురేష్ బాబు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావుకు ఆహ్వాన పత్రిక అందజేసిన కార్యక్రమం

- ప్రజ్ఞాపూర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఫిబ్రవరి, 22,(నగరనిజం): హైదరాబాద్ లో మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావును అతని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వచ్చెనెల మూడవ తేదీన జరిగే శ్రీ మాంకాళి ,శ్రీ పెద్దమ్మ, శ్రీ నల్ల పోచమ్మ, త్రిశక్తి, దేవాలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కు రావాలని ఆహ్వాన పత్రిక ప్రజ్ఞాపూర్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రొట్టెల శ్రీనివాస్, కదుల్ల దేవేందర్ ,కాటు రాజు ,ఎల్ల వెంకటేశం, తలారి రాజు, కదుల్ల భాస్కర్ , మనోహర్ యాదవ్ ,తదితరులు పాల్గొన్నారు

# పాటే నా ప్రాణం...

- పాట ద్వారా ప్రజలను చైతన్య పరిచిన రాజశేఖర్
- రాజశేఖర్ కు ఉత్తమ కళాకారునిగా గుర్తింపు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22 నగరనిజం : వికారాబాద్ జిల్లా బొంపల్లి గ్రామానికి చెందిన రాజశేఖర్ తెలంగాణ ఉద్యమంలో తనయొక్క పాటల ద్వారా ప్రజలను చెయితన్య పరుస్తూ అదేవిదంగా జానపద గాయకుడుగా తనయొక్క గలాన్ని దేశవ్యాప్తంగా వనిపిస్తూ, యూట్యూబ్ ద్వారా కూడా విన్పించి అనేక జానపద పాటలను రచించి శనివారం నాడు సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో తెలుగు కళా రత్నాలు సేవా సంస్థ వారు రాజశేఖర్ యొక్క ప్రతిభను గుర్తించి ఉత్తమ కళాకారునిగా గుర్తింపు పొంది “సీఈఓ యు.వి. రత్నం, ప్రోగ్రామ్ డైరెక్టర్ దనాషి ఉషారాణి మరియు హై కోర్ట్ అడ్వకేట్-తెలంగాణ డా.. జగదీశ్వర్రావు, కర్ణాటక సంగీత గాయకులు పుల్లూరి బాలసుబ్రమణ్యమ్, తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రరాష్ట్ర అధ్యక్షులుభూపతివేంకటేశ్వర్లు చేతులమీదగా జాతీయ నంది అవార్డును అందుకున్నాడు. రాజశేఖర్ కు అవార్డు రావడం పట్ల గ్రామ ప్రజలు కుటుంబ సభ్యులు స్నేహితులు ఆనంద వ్యక్తం చేస్తున్నారు.

# డిజిటల్ పంట నమోదులో వ్యవసాయ విస్తరణ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలపై పేట జిల్లా వ్యవసాయ అధికారికి వినతి



నారాయణపేట, ఫిబ్రవరి,22(నగరనిజం):కేంద్ర ప్రభుత్వం. ఆయారాష్ట్రాల్లో డిజిటల్ పంట నమోదు కోసం వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించింది. అదే విధానాన్ని తమకూ వర్తింపజేయలని కోరుచున్నాము. మండు వేసవికి క్షేత్రస్థాయిలో సర్వే చేయడంతో అనేక ఇబ్బందులు గురి అవుతున్నామని డిజిటల్ క్రాప్ నమోదు క్రమములో వ్యక్తిగత సెల్ఫోన్లు వాడడం జరుగుతుంది. కావున వెంటనే శాఖ పరంగా నూతన మొబైల్ ఫోన్లు ఇప్పించాలని తెలియజేయడం జరిగింది. రైతుభరోసా విషయంలో 3ఎకరాల లోపు ఉన్న రైతులకు కూడా కొన్ని సర్వే నంబర్లకు సంబంధించిన డబ్బులు పడలేదు అని డీఏ వో గారి దృష్టికి తీసుకురాగా జిల్లా వ్యవసాయధికారి స్పందిస్తూ మార్చి 31 వరకు ప్రతి ఒక్క రైతుకు రైతుభరోసా జమ చేయడం జరుగుతుంది అని తెలిపారు.అలాగే డిజిటల్ పంట నమోదు కార్యక్రమంలో ముఖ్యంగా మహిళా ఉద్యోగులు ఒంటరిగా సర్వే కోసం వెల్లడానికి భయపడుతున్నారని వివరించారు .ఏఈవోలు వివరించిన సమస్యలను పై అధికారుల దృష్టికి తీసుకెళ్ళతామని డి ఏ ఓ జాన్ సుధాకర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఏఈవోలు అందరూ పాల్గొన్నారు.

# ప్రశన్న హరికృష్ణ విద్యార్థుల భవిష్యత్ ను గాలికి వదిలి కోచింగ్ సెంటర్స్ అమ్ముడు పోయాడు

- ప్రశన్న హరికృష్ణ ఒక పేద్ద బడి దొంగ
- కళాశాలకు ఎగనామం పేట్టి పుస్తకాలు రాసి కోట్లకు రూపాయలు గడించాడు
- గుంజపడుగు హరిప్రసాద్
- బిసి కుల సంఘాల ఐక్యవేదికరాష్ట్ర అధ్యక్షుడు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఫిబ్రవరి, 22,(నగర నిజం): గజ్వేల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ పట్టబదులు నియోజకవర్గ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ ను గెలిపించాలని కోరడం జరిగింది.ప్రసన్న హరికృష్ణకు బిసిల మధ్యలో చీలికలకు ప్రయత్నం చేస్తున్నాడు అయిన మాత్రం బిజెపి పార్టీ కనుసన్నలలో పనిచేస్తున్నాడు బిజెపి హరికృష్ణ జరిగిన ఒప్పందం ఏంటో ప్రజలకు చెప్పాల్సిన అవసరం అవసరం ఉంది రాజకీయ ఓనమాలు నేర్చుకునే సమయంలోనే నాలుగు పార్టీల అఫిస్ ల గుమ్మం తొక్కడం సిగ్గుచేటు, మొదట కాంగ్రెస్, వారు టికెట్ నిరకరించాడంతో బిఆర్ఎస్ పార్టీ వైపు చూసినాడు, అక్కడ కూడ నిరాశ ఎదురైంది ఇప్పుడు బిఎస్పి టికెట్ మీద పోటీ చేస్తున్నే బిజెపి పార్టీతో కుమ్మకై తెరచాడు రాజకీయలు చేస్తున్నాడు.హరికృష్ణ తను ప్రభుత్వ ఉద్యోగిగా కళాశాలలో పనిచేసిన సమయంలో తను చదువు చెప్పాల్సిన కాలేజీ పిల్లలను గాలికి వదిలేసి కోచింగ్ సెంటర్స్ కు అమ్ముడు పోయడు ఇప్పుడు తన సొంత ఎజెండాను అమలు చేసి తన దృష్టి అంత పుస్తకాల తీయడం పైననే పెట్టి తద్వారా కోట్ల రూపాయలు దండుకొని ఇప్పుడు వారు ఎమ్మెల్సీ ఎలక్షన్ లోకి పోటీ చేయడాన్ని ప్రజలు అన్నీ కూడ గమనిస్తున్నారని వారు అన్నారు.ప్రశన్న హరికృష్ణ అక్రమంగా కోట్ల రూపాయలు సంపాదించుకొని ఇప్పుడు ఎమ్మెల్సీగా పోటీ చేస్తూ కేవలం డబ్బులు సంపదనే లక్ష్యంగా అతను రాజకీయాలకు వచ్చారని అన్నారు హరికృష్ణ ను నమ్మడానికి బిసి అమాయకులు కదాని. అతడు ఉద్యోగంలో ఉన్న కాలంలో ఏనాడు బిసి ఉద్యమంలో పాల్గొనలేదు. కనీసం తెలంగాణ ఉద్యమంలో కూడ జై తెలంగాణ అని నినాదం చేసిన సందర్భాలు లేవు అలాగే పేద విద్యార్థుల కోసం వారు చేసిన కృషి కూడ ఏమీ లేదు.ఎందుకు హరికృష్ణకు ఓట్లేసి గెలిపించాలి తను స్వయంగా నాకు ఓట్లు వెయ్యాలి టీచర్ ఓటు మాత్రం బిజెపి అభ్యర్థికి వెయ్యాలని తన అనుచరుల ద్వారా ప్రచారం చేస్తున్నారు. ప్రశన్న హరికృష్ణ ఒక బడి దొంగ తను చదువు చేసిన బడిలో ఎంతోమంది విద్యార్థుల ఉన్నతమైన స్థానంలో ఉన్నారో చెప్పాల్సిన అవసరం ఉంది కానీ వారు మాత్రం నేను కోచింగ్ ఇవ్వడం ద్వారా ముప్పై వేల మంది విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చాయని చెప్పటానికి సిగ్గు ఉండాలని,ఇప్పుడు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీలందరూ చాలా అప్రమత్తంగా ఉండి బీసీలలో చీలిక తెచ్చే కుట్రలు చేసే వారి పట్ల అప్రమత్తంగా ఉండి ఎమ్మెల్సీ అభ్యర్థి సర్దార్ రవీందర్ సింగ్ ను గెలిపించాలని బీసీ సమాజాన్ని కోరుతున్నాను అని బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో బిసి కుల సంఘాల ఐక్యవేదిక నాయకులు పోన్నం అనీల్ గౌడ్, రారోజుల శివ కుమార్, నార్ల అశోక్, పరునంది సంపత్, గాజుల అరుణ్ తదితరులు పాల్గొన్నారు

# -యువత క్రీడల్లో రాణించాలి - సామాజికవేత్త తీగల శివ ముదిరాజ్

- శంషాబాద్ హుడా కాలనీలో హుడా ప్రీమియర్ లీగ్ సీజన్ 4 క్రికెట్ పోటీలు
- విజేతలకు బహుమతులు అందజేసిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, సామాజికవేత్త తీగల శివ ముదిరాజ్
- క్రీడా పోటీలకు స్పాన్సర్ గా వ్యవహరిస్తున్న బండి గోపాల్ యాదవ్, తీగల శివ ముదిరాజ్







రాజేంద్రనగర్, ఫిబ్రవరి 22(నగరనిజం ప్రతినిధి):యువత క్రీడల్లో రాణించాలని ప్రముఖ సామాజికవేత్త తీగల శివ ముదిరాజ్ పిలుపునిచ్చారు. క్రీడల అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నందున యువత క్రీడలపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హుడా కాలనీ వేదికగా ఫిబ్రవరి 16వ తేదీన హుడా ప్రీమియర్ లీగ్ సీజన్ 4 క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీల్లో మొత్తం ఆరు జట్లు తలపడగా శనివారం నాడు ఫైనల్స్ పోటీలు జరిగాయి.బండి శ్రీకాంత్ యాదవ్, టి. సాయి, సయ్యద్ బాబా, పి ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్రీడా పోటీలకు సామాజికవేత్త తీగల శివ ముదిరాజ్, శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, శేఖర్ గౌడ్,బీఆర్ఎస్ సీనియర్ నేత కొనమొల్ల శీను, కుమ్మరి బాలరాజ్ స్పాన్సర్లుగా వ్యవహరించారు. హోరాహోరీగా జరిగిన హుడా ప్రీమియర్ లీగ్ సీజన్ 4 క్రికెట్ ఫైనల్స్ పోటీల్లో హుడా స్ట్రైక్కర్స్ టీం విజేతగా నిలవగా....హుడా లయన్స్ జట్టు రన్నర్ గా నిలిచింది. ఈ నేపథ్యంలో శనివారం నాడు జరిగిన బహుమతి ప్రధానోత్సవం వేడుకకు సామాజికవేత్త తీగల శివ ముదిరాజ్ తో పాటు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు విజేతలకు బహుమతులు అందజేశారు.అనంతరం మాట్లాడిన సామాజికవేత్త తీగల శివ ముదిరాజ్... యువత క్రీడల్లో రాణించాలని దిశా నిర్దేశం చేశారు. మండల జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర జాతీయ స్థాయిలో క్రీడల్లో రాణించడం ద్వారా తాము పుట్టిన ఊరికి తద్వారా రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రఖ్యాతలు తేవాలని శివ ముదిరాజ్ పిలుపునిచ్చారు. క్రీడాకారులకు తన వంతు సహకారం అందిస్తానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఫైనల్స్ పోటీల్లో విజయం సాధించిన హుడా స్ట్రైక్కర్స్ టీం తో పాటు రన్నర్స్ గా నిలిచిన హుడా లయన్స్ జట్టు కెప్టెన్ సాయి ని తీగల శివ ముదిరాజ్ అభినందించారు.

**• క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యం - బండి గోపాల్ యాదవ్**

యువత క్రీడల్లో రాణించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ చెప్పారు. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని అందువల్ల ఓటమితో కృంగిపోకుండా విజయం వైపు అడుగులు వేయాలని ఆయన క్రీడాకారులకు దిశా నిర్దేశం చేశారు. పోటీల్లో గెలుపొందిన విజేతలతో పాటు రన్నర్ గా నిలిచిన జట్టు సభ్యులను బండి గోపాల్ యాదవ్ అభినందించారు. క్రీడల్లో యువత రాణిస్తుండడం శుభసూచకమని బండి గోపాల్ యాదవ్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో హుడా లయన్స్ టీం కెప్టెన్ సాయి తదితర క్రీడాకారులు పాల్గొన్నారు.



# ప్రమాదంలో మరణించిన బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



కొల్లాపూర్ ఫిబ్రవరి 22 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)పాన్ గల్ మండలం రేమొద్దుల గ్రామానికి చెందిన నరసింహా రెడ్డి కొద్ది రోజుల క్రితం రోడ్ ప్రమాదంలో మృతి చెందారు. శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి నేను ఉన్నానని ఆదర్యపడవద్దని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కుటుంబసభ్యులను ఓదార్చారు. అనంతరం నరసింహా రెడ్డి మరణించడం మీ కుటుంబానికి ఎంత నష్టమో నాకు కూడా అంతే నష్టం అని, వారు పార్టీ కోసం చాలా కష్టపడ్డారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ం

# బీరం లక్ష్మారెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



కొల్లాపూర్ ఫిబ్రవరి 22 (నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) మాజీ శాసనసభ్యులు బీరం హర్షవర్ధన్ రెడ్డి తండ్రి లక్ష్మా రెడ్డి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స అనంతరం వారి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలిసి మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి లక్ష్మా రెడ్డి ని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు ఈకార్యక్రమంలో బీఆర్ ఎస్ రాష్ట నాయకులు అభిలాష్ రావు, మాజీ ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, పెంట్లవెల్లి మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు రాజేష్, సురేందర్ గౌడ్ ఉన్నారు.

# కబడ్డీ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రధానం

- బీఆర్ఎస్ పార్టీ బిసీ సెల్ అధ్యక్షుడు ఆర్.సి. గౌడ్









నగరనిజం తాండూర్ ప్రతినిధి ఫిబ్రవరి 22:వికారాబాద్ జిల్లా తాండూర్ మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో కబడ్డీ టోర్నమెంట్ నిర్వహించారు.ఈ టోర్నమెంట్ కు ముఖ్య అతిథిగా హాజరైన ఆర్ సి గౌడ్కబడ్డీ టోర్నమెంట్ లో గెలిచిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.మొదటి బహుమతి గెలుచుకున్న తాండూర్ శివాజీ టీమ్ (మోడల్ స్కూల్ జిన్గుర్తి) కు రూపాయలు 5.000 టీం సభ్యులకు అందజేశారు.రెండవ బహుమతి జీవన్గి టీమ్ గెలుచుకోగా వారికి రూ. 2000 టీం సభ్యులకు అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఆర్ సి గౌడ్ మాట్లాడుతూ నేటి యువత చదువుతో పాటు క్రీడల దృష్టి సారించడంతో మానసిక ఉల్లాసం, చదువుల్లో, క్రీడల్లో పోటీతత్వం పెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తాండూర్ మండలబీఆర్ఎస్ పార్టీ బిసీ సెల్ అధ్యక్షుడు ఆర్ సీ గౌడ్, ఘని కార్మిక సంఘం అధ్యక్షులు పండరి, డైరెక్టర్లు బోయిని నర్సింహులు, వడ్ల మల్లేశం, జక్లపల్లి శ్రీశైలం, టోర్నమెంట్ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్‌లో గంజాయి ముఠా ఆట కట్టించిన ఎస్ఓటి టీమ్స్

- 150 గ్రాముల గంజాయి పట్టివేత
- నలుగురు యువకుల అరెస్ట్
- పట్టుబడ్డ నిందితుల్లో ఇద్దరు మైనర్లు
- నిందితులను ఆర్జీఐఏ పోలీసులకు అప్పగింత





రాజేంద్రనగర్, ఫిబ్రవరి 22(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ లో ఓ గంజాయి ముఠా ఆట కట్టించారు ఎస్ఓటి టీమ్స్. శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీసుల తో కలిసి జాయింట్ ఆపరేషన్ నిర్వహించిన ఎస్ఓటి బృందాలు.... 150 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకొని నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.పట్టుపడ్డారు నిందితుల్లో ఇద్దరు మైనర్లు ఉండడం విశేషం. ఈ ఘటన శంషాబాద్ లో కలకలం రేపింది. శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ ఇన్స్పెక్టర్ బాలరాజు కథనం ప్రకారం గంజాయి పట్టివేతకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు రంగంలోకి దిగిన ఎస్ఓటి టీమ్స్ శంషాబాద్ ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని ఓయో ఓటల్ తో పాటు పలు ప్రాంతాల్లో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా గంజాయిని చిన్నచిన్న ప్యాకెట్లలో విక్రయిస్తున్న ఓ యువకుడిని అదుపులోకి తీసుకున్న ఎస్ఓటి టీమ్స్.... గంజాయిని కొనుగోలు చేసిన మరో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితులు ఆంధ్ర ప్రదేశ్, ఒరిస్సా ప్రాంతాల నుండి గంజాయిని కొనుగోలు చేసి చిన్న చిన్న ప్యాకెట్ల రూపంలో శంషాబాద్ పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లుగా ఎస్ఓటి టీమ్స్ గుర్తించాయి. ఈ మేరకు నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్న ఎస్ఓటి బలగాలు.. వారి వద్ద నుండి 150 గ్రాముల గంజాయితో పాటు నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను శంషాబాద్ ఆర్జీఐఏ పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన శంషాబాద్ కలకలం రేపింది. నిందితులకు ఇంకా ఎవరెవరితో సంబంధాలు ఉన్నాయి, ఎక్కడ నుండి తరలిస్తున్నారు అనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు సాగిస్తున్నారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బాలరాజు ప్రకటించారు.



Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# వనపర్తి నియోజకవర్గంలో పలు వ్యవసాయ రంగానికి అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

- ముఖ్య అతిథులుగా హాజరైన భూమి పూజలో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- మంత్రి జూపల్లి కృష్ణారావు- వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి- పార్లమెంటు సభ్యులు మల్లు రవి- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి -డి సి సి బి విష్ణువర్ధన్ రెడ్డి - పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్నారు





వనపర్తి జిల్లా / నగర నిజం : వనపర్తి నియోజకవర్గంలో శనివారం నాడు రైతులకు భవిష్యత్తును ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించాలని లక్ష్యంతో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నీ రైతే అభివృద్ధి లక్ష్యంగా ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఉన్న మంచి నూనె కొరతను అధిగమించి ఇతర దేశాలకు ఎగుమతి చేసేస్తాయికి ఎదిగేందుకు అత్యధికంగా పామాయిల్ సాగుని పెంచాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. రాష్ట్ర అబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి వనపర్తి జిల్లాలో పర్యటించి దేవరకద్ర నియోజకవర్గంలోని సంకిరెడ్డి పల్లి గ్రామంలో ప్రీయునిక్ సంస్థ ద్వారా నిర్మించనున్న పాయిల్ ఫ్యాక్టరీకి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పామాయిల్ రైతులతో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ భారత దేశంలో ప్రజలకు అవసరమైన మేరకు వంట నూనె ఉత్పత్తి లేకపోవడం వల్ల ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నామని తద్వారా మన ఫారెన్ నిల్వలు ఇతర దేశాలకు చెల్లించడం జరుగుతుందన్నారు. దేశంలో వంతనునెల లోటు భర్తీ చేయాలంటే 70 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు చేయాల్సిన అవసరం ఉందన్నారు. తక్కువ పెట్టుబడి తో అత్యధిక లాభం పొందే పంట పామాయిల్ పంట మాత్రమే అని అన్నారు. పామాయిల్ సాగుకు ప్రభుత్వం ద్వారా ఎకరాకు 51 వేల సబ్సిడీ ఇస్తుందన్నారు. మొక్కల పంపిణితో మొదలుకొని డ్రిప్, 4 సంవత్సరాల వరకు అంతర్ పంట సబ్సిడీ కింది ఎకరాకు 4200 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. ఆయిల్ పామ్ కంపెనీ వారు రైతులతో ఒప్పందం చేసుకుని పంట చేతికి వచ్చాక నేరుగా కంపెనీ వారే కొనుగోలు చేసుకుంటారని చెప్పారు. ప్రస్తుతం పామాయిల్ గెలలు మార్కెట్ లో టన్నుకు 20,487 రూపాయల ధర పలుకుతుందనీ త్వరలోనే 25 వేలకు చేరుకుంటుందని తెలియజేశారు.ఇప్పుడు భూమి పూజ చేస్తున్న పామాయిల్ కంపెనీ. ఆగష్టు 15 నాటికి ప్రారంభోత్సవం చేస్తామని అదేవిధంగా బీచ్ పల్లి వద్ద ఉన్న వేరు సెనగ ఆయిల్ కంపెనీని మరమ్మతులు చేసి పామాయిల్ కంపెనీగా ఇదే సంవత్సరంలో ప్రారంభించుకుంటామని భరోసా ఇచ్చారు. రైతులు రాష్ట్రంలో అత్యధికంగా పామాయిల్ సాగు చేపట్టాలని రాష్ట్రంలో 20 లక్షల ఎకరాల్లో పామాయిల్ తోట సాగు చేయించి ప్రతి జిల్లాకు ఒక పామాయిల్ కంపెనీ స్థాపించడం ప్రభుత్వ లక్ష్యంగా ప్రకటించారు. రైతులు పంట మార్పిడి వైపు అలోంచించాలని వనపర్తి జిల్లాలో 11 వేల ఎకరాల్లో సాగుకు లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. పామాయిల్ సాగులో భారత దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలబడాలని తెలిపారు. దేవరకద్ర శాసన సభ్యులు, వనపర్తి శాసన సభ్యులు అడిగిన అన్ని అభివృద్ధి పనులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. సంకిరెడ్డి పల్లి గ్రామ ప్రజలకు పామాయిల్ కంపెనీ వల్ల ఎలాంటి నష్టం జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని, అవసరం అయి వారు కోరుకుంటే ఇక్కడి నుంచి తరలించడానికి సైతం వెనూకాడమని హామి ఇచ్చారు.ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లా ప్రజలు ఎన్నో రోజుల నుంచి ఎదురుచూస్తున్న పామాయిల్ కంపెనీ ఎట్టకేలకు భూమి పూజ చేసుకోవడం జరిగిందని, త్వరలోనే నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రీయునిక్ సంస్థను కోరారు. జిల్లాలో ఇది వరకే సాగు చేసిన పంటకు గెలలు కోతకు వస్తున్నాయని, వాటిని కోసిన 24 గంటల్లో అయిల్ గా మార్చాల్సి ఉంటుందని లేనియెడల అది పనికిరాకుండా పోతుందన్నారు. భారత దేశం వంటనూనెలు, పప్పు దినుసుల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. వేరుశెనగ హెక్టారులో తీసిన వేరుశెనగ నుండి వంట నూనె 0.4 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అయితే పామాయిల్ గెల నుంచి హెక్టారుకు 4 మెట్రిక్ టన్నుల వంట నూనె ఉత్పత్తి అవుతుందన్నారు. పామాయిల్ సాగు వల్ల సంవత్సరానికి ఎకరాకు 1.5 లక్షల ఆదాయం వస్తుందని తెలియజేశారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు బిడ్డ అని, బడుగు బలహీన వర్గాలు, రైతుల సమస్యలు తన సమస్యలు గా భావించి పరిష్కరిస్తున్నారని అన్నారు. ఇంటింటి సర్వే, కులగణన విజయవంతంగా పూర్తి చేసి ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు నెరవేర్చేందుకు కృషి చేస్తున్నారన్నారు.స్థానిక శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ సంకిరెడ్డి పల్లిలో పామాయిల్ కంపెనీ ఏర్పాటు వల్ల పర్యావరణ హానికర వ్యర్థాలు లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. సహకార సంఘాల అధ్యక్షులు పదవీకాలం మరో 6 నెలలు పొడిగించినందున ధన్యవాదాలు తెలిపారు. భుత్పూర్ అడ్డాకుల మధ్య మరో మార్కెట్ యార్డు మంజూరు చేయాలని, దేవరకద్ర నియోజకవర్గంలో మరో 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాం ను మంజూరు చేయాలని మంత్రిని కోరారు. మండలాల్లో వ్యవసాయ అధికారులకు కార్యాలయాల కొరత ఉందని వాటిని మంజూరు చేయాలని, రైతులకు వ్యవసాయ పనిముట్లు మంజూరు చేయాలని కోరారు. ఆయిల్ పామ్ కంపెనిలో పనిచేసేందుకు ఈప్రాంత ప్రజలకే ఉద్యోగ అవకాశం కల్పించే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో 1680 మంది రైతులు 5500 ఎకరాల్లో పామాయిల్ సాగు చేస్తున్నారని, త్వరలో 10 వేల ఎకరాలకు సాగు విస్తీర్ణం పెంచే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యానవన శాఖలో సిబ్బంది కొరత ఉందని వాటిని భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మూడు వంతెనల నిర్మాణానికి అనుమతులు తీసుకున్నామని, జిల్లాలో వేరు సెనగ సాగు ఎక్కువగా ఉన్నందున పెద్ద మందడి మండలంలో వేరు శెనగ పరిశోధన కేంద్రం మంజూరు చేయాల్సిందిగా మంత్రిని కోరారు. వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ఉద్యాన వన శాఖ మేనేజింగ్ డైరెక్టర్ యాస్మిన్ బాషా, డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, ఆయిల్ ఫెడ్ చైర్మన్ రాఘవ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సైతం మాట్లాడారు.అంతకు ముందు పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న ఉప వైద్య కేంద్ర భవనం, మోజర్ల గ్రామ పంచాయతీ పరిధిలో రూ. 8.38 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన వ్యవసాయ గోదాముల సముదాయానికి శంఖుస్థాపన చేశారు. అదేవిధంగా పెబ్బరులో రూ. 5.50 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న మరో వ్యవసాయ గోదాము 5000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగినది, రూ. 44 లక్షల వ్యయంతో వ్యవసాయ కార్యాలయ అదనపు భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. రూ. 3.00 కోట్లతో పెబ్బేరులో ఇంతకుముందు కాలిపోయిన మార్కెట్ యార్డు గోదాము పునర్నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు.అనంతరం గోపాల్ పేట్ మండలం బుద్దారం గండి ఆంజనేయ స్వామి దేవాలయంలో స్వామిని దర్శనం చేసుకున్నారు. అక్కడే గోపాల్ పేట మండలం పోల్కేపాడ్ గ్రామంలో వ్యవసాయ మార్కెట్ యార్డు, ఘనపూర్ మార్కెట్ యార్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. అదనపు కలక్టర్ రెవెన్యూ జి . వెంకటేశ్వర్లు, ఆర్డీఓ సుబ్రమణ్యం , వనపర్తి మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, దేవరకద్ర మార్కెట్ యార్డు చైర్మన్ ప్రశాంత్, పి. ఏ.సి.ఎస్ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



NN NEWS
నగరనిజం

# 96 వారాలకు చేరుకున్న సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం

- జైశ్రీరామ్ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సాహంగా సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం చేసిన చిన్నారులు
- సనాతన హిందూ ధర్మ పరిరక్షణకు కంకణబద్ధులు కావాలని శ్రీరామ్ సిద్దు ముదిరాజ్ పిలుపు





రాజేంద్రనగర్, ఫిబ్రవరి 22(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ లో చిన్నారులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న శ్రీ హనుమాన్ చాలీసా సామూహిక పారాయణం శనివారం నాటికి 96వ వారానికి చేరుకుంది. చిన్నారులు భక్తి భావంతో కొనసాగిస్తున్న సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఓల్డ్ గొల్లపల్లి రోడ్డు లో వై.ఎన్.ఆర్ గార్డెన్ ఎదురుగా ఉన్న పురాతన శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో గడిచిన 96 వారాలుగా జై శ్రీరామ్ కమిటీ ఆధ్వర్యంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహిస్తున్నారు. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరూ కలిసి ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రతి శనివారం ఈ వేడుకను కొనసాగిస్తున్నారు. శంషాబాద్ పరిసర ప్రాంతాలకు చెందిన చిన్నారులు పెద్ద ఎత్తున సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమంలో పాల్గొంటుండడం విశేషం. ఈ నేపథ్యంలో శనివారం నాటికి సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం 96 వారాలకు చేరుకుంది. చిన్నారులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న ఈ వేడుక అందరిలో భక్తి భావాన్ని ప్రేరేపిస్తోంది. మరోవైపు గడిచిన 96 వారాలుగా సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమంలో పాల్గొంటున్నా భక్తులకు చిన్నారులకు జై శ్రీరామ్ కమిటీ సభ్యులు శ్రీరామ్ సిద్దు ముదిరాజ్ కృతజ్ఞతలు చెప్పారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని అలవర్చుకోవాలని ఆయన సూచించారు. మరోవైపు సనాతన హిందూధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కంకణ బద్దులు కావాలని శ్రీరామ్ సింధు ముదిరాజ్ పిలుపునిచ్చారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- ప్రజల ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత
- ఇబ్రహీంపట్నం, ఖానాపూర్ లో బస్తీ దవాఖానలు ప్రారంభం





ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 22 ( నగరనిజం ) : ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలో, ఖానాపూర్ గ్రామంలో బస్తీ దవాఖానాలను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై స్థానిక మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్యానికి తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అనటానికి నిదర్శనం బస్తీ దవాఖానాలేనని పేర్కొన్నారు. పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా పట్టణాల్లో, గ్రామాల్లో బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం నిరంతరం శ్రద్ధ చూపుతుందని అన్నారు. పేదల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ధ్యేయమన్నారు. పేద ప్రజలు బాగుండాలనేదే రేవంత్ రెడ్డి లక్ష్యం అన్నారు. ప్రజలందరూ బస్తీ దవాఖానాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బస్తీ దావాఖానాలు ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా పనిచేయాలన్నారు. బస్తీ దవాఖానాలలో ప్రజలకు వైద్యులు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్, పీఏసీఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి, మాజీ వైస్ చైర్మన్ బర్ల మంగ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొంతరమోని రాజు, కమీషనర్ రవింద్రసాగర్, మాజీ కౌన్సిలర్ పంది శంకరయ్య, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల రాజశేఖర్ రావు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సికిందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేయండి

- నూతన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సూచన
- పోచారంలో శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం
- ఆలయ కమిటీ చైర్మన్ గా దాయి నరేష్ యాదవ్ నియామకం





ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 22 ( నగరనిజం ) : శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోచారం గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్ళపల్లి చిన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుమ్మటి శ్రీశైలంల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయ కమిటీ చైర్మన్ గా దాయి నరేష్ యాదవ్, వైస్ చైర్మన్ గా పులికంటి వెంకటరాంరెడ్డి, డైరక్టర్లుగా పంది సుశీల మహేందర్, నల్లబోలు రంగారెడ్డి, కాటం కృష్ణా గౌడ్, తదితరులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఎమ్మెల్యే, దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నూతన ఆలయ కమిటీ ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉండాలన్నారు. శ్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయం పురాతన చరిత్ర కలిగిన ఆలయం అన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా ఆలయ అభివృద్ధి జరగాలన్నారు. ఆలయ అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు. ఆలయ చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలన్నారు. ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడలన్నారు. ఆలయ అభివృద్ధికి అందరూ సహకరించాలన్నారు. ఆలయ అభివృద్ధికి నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నూతన ఆలయ కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభిబంధించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ నరేష్ యాదవ్ మాట్లాడుతూ... ఆలయ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. భక్తి,శ్రద్ధలతో ఆలయ అభివృద్ధికి పాటుపడతామని చెప్పారు. ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ మాంకాల కరుణాకర్, పీఏసీఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్ళపల్లి చిన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుమ్మటి శ్రీశైలం, సీనియర్ నాయకులు తాళ్ళపల్లి వెంకటేష్, కాంగ్రెస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు పల్లె నరసింహ, సీఎచ్.శివ, దేవాదాయ శాఖ అధికారులు ప్రణీత్ కూమార్, శ్రీనివాస్ శర్మ, పంతులు కృష్ణమాచార్యులు, గోధాసు జంగయ్య, శ్రీను, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సికిందర్ రెడ్డి, వంగేటి తిరుమల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజయ్ నివాస్ ఫేస్ వన్ ప్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్ ఎన్నికల్లో గెలిచిన నూతన కమిటీ ప్రమాణస్వీకారం






కొత్తపేట్ /నగరనిజం: కొత్తపేట్ డివిజన్ పరధి మోహన్ నగర్ లోని ప్రజయ్ నివాస్ ఫేస్ వన్ ప్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్ కు జరిగిన ఎన్నికల్లో గెలిచిన నూతన కమిటీ సభ్యులు స్థానిక కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్, లింగాల నాగేశ్వర్ గౌడ్ సమక్షంలో శనివారం నాడు ప్రమాణ స్వీకారం చేశారు. ఇందులో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమ వంతు బాధ్యత ను సక్రమంగా నిర్వర్తిస్తూ ప్రజయ్ నివాస్ అపార్ట్మెంట్స్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం నూతన కమిటీ సభ్యులకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అపార్ట్మెంట్ వాసులు పాల్గొన్నారు.



# వెనుకబడిన వర్గాలకు (బీసీ) 42% రిజర్వేషన్ కల్పించాలి

## టీపీసీసీ న్యాయ విభాగం (లీగల్ సెల్) రంగారెడ్డి జిల్లా చైర్మన్ హయత్‌నగర్ కోర్టు అధ్యక్షులు బొడ్డు బిక్షపతి గౌడ్



రంగారెడ్డి / నగరనిజం : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని గౌరవిస్తూ, రాష్ట్రంలోని అన్ని కోర్టుల్లో అదనపు ప్రభుత్వ అభియోక్తా (అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ – పీపీ), ప్రభుత్వ న్యాయవాది (గవర్నమెంట్ ప్లీడర్ – జీపీ), సహాయ ప్రభుత్వ న్యాయవాది (అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ – ఏజీపీ) స్థిర న్యాయ సలహాదారుల (స్టాండింగ్ కౌన్సిల్) నియామకాల్లో వెనుకబడిన వర్గాలకు (బీసీ) 42% రిజర్వేషన్ కల్పించాలని టీపీసీసీ న్యాయ విభాగం (లీగల్ సెల్) రంగారెడ్డి జిల్లా చైర్మన్ మరియు హయత్‌నగర్ కోర్టు అధ్యక్షులు బొడ్డు బిక్షపతి గౌడ్ డిమాండ్ చేశారు. ఈ నియామకాల విషయంలో టీపీసీసీ న్యాయ విభాగం చైర్మన్‌లను సంప్రదించి, ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాన్ని పాటించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మునుపటి ఎమ్మెల్సీ ఎన్నికలు, రాబోయే గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్, పురపాలక (మున్సిపల్), కార్పొరేటర్ ఎన్నికల దృష్ట్యా బీసీ రిజర్వేషన్ అనివార్యమని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని మంత్రులు, శాసన సభ్యులు (ఎమ్మెల్యేలు), అన్ని శాఖల అధికారులు ఈ నిర్ణయాన్ని గౌరవించి అమలు చేయాలని, లేదంటే ఇది కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి కి ప్రతికూలంగా మారుతుందని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ మరియు ముఖ్యమంత్రి "మాటల మనుషులు కాదు, చేతల మనుషులు" అని తెలంగాణ ప్రజలకు తెలియజేయాల్సిన సమయం వచ్చిందని, అందుకే ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం కచ్చితంగా అమలు చేయాలని బొడ్డు బిక్షపతి గౌడ్ విజ్ఞప్తి చేశారు.

# శ్రీ గాబ్రియల్ గ్రామర్ హై స్కూల్ 5వ వార్షికోత్సవ ఘనంగా వేడుకలు



హయత్ నగర్/నగరనిజం : విద్యార్థుల ఆటపాటలతో ఉత్సాహంగా, ఉల్లాసంగా శ్రీ గాబ్రియల్ గ్రామర్ హైస్కూల్ 5వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాయి. స్కూల్ కరస్పాండెంట్ సింగిరెడ్డి మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు హయత్ నగర్ సీఐ నాగరాజు గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, కళాప్రదర్శనలు సభికులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథి నాగరాజు గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థుల బహుముఖ అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అభిప్రాయ పడ్డారు. విద్యా,సాంస్కృతిక అభివృద్ధికి తోడ్పాటు నందిస్తున్న స్కూల్ యాజమాన్యాన్ని, ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పారంద రమేష్, ఏఎస్ఐ కృష్ణ, స్కూల్ టీచర్లు శ్రీధర్ రెడ్డి, శిరీషా రెడ్డి, సంధ్యారెడ్డి, పార్వతి, ప్రసన్న, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని వేడుకలను ఉత్సాహ భరితంగా సాగనిపించారు.




# రంజాన్ నెల ప్రారంభం నుండి రంజాన్ పండుగ ముగిసే వరకు చెయ్యాల్సిన ముందస్తు ఏర్పాట్ల



మెదక్ బ్యూరో/నగర నిజం:సిద్దిపేట 22 ఫిబ్రవరి 2025రంజాన్ నెల ప్రారంభం నుండి రంజాన్ పండుగ ముగిసే వరకు చెయ్యాల్సిన ముందస్తు ఏర్పాట్ల గూర్చి శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ సమావేశం జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ అబ్దుల్ హమీద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టరు మాట్లాడుతూ..మార్చి మొదటి వారం రంజాన్ మాసం ప్రారంభం నుండి రంజాన్ పండుగ ముగిసే వరకు రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం అన్ని ఏర్పాట్లు చెయ్యాలని అన్ని శాఖల అధికారులకు తెలిపారు. మసీదు పరిసరాల్లో శానిటేషన్ పనులు చెయ్యాలని, సరిపడే విదంగ నీటిని సరఫరా చెయ్యాలని గ్రామాల్లో డిపిఓ, మునిసిపాలిటిల్లో మున్సిపల్ కమిషనర్ లు చూసుకోవాలి. ఈ మాసం మొత్తం ముఖ్యంగా ఉదయం, సాయంత్రం ప్రార్థన సమయాల్లో కోతలు లేని విద్యుత్ సరఫరా చెయ్యాలని విద్యుత్ శాఖ అధికారులకి తెలిపారు. అందరికీ సదుపాయం కొరకు మున్సిపల్ పరిధిలో కిరాణా దుకాణాలు, క్లాత్ షోరూం రాత్రి వేళల్లో కొంత సమయాలలో తెరిచి ఉంచేలా చర్యలు తీసుకోవాలని లేబర్ డిపార్ట్మెంట్ అధికారులకి తెలిపారు. రంజన్ మాసంలో ముఖ్య దినాలలో మసీదుల్లో జనాల తాకిడి ఎక్కువగా ఉంటుంది కావున హెల్త్ క్యాంపు లు ఏర్పాటు చెయ్యాలని డిఎం అండ్ ఎచ్ఓ కి తెలిపారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మరియు శాంతి భద్రతలకి భంగం కలగకుండా ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలని అలాగే గట్టి బందోబస్తు ఏర్పాటు చెయ్యాలని పోలీస్ అధికారులకి తెలిపారు. ముస్లిం కమిటీ పెద్దలు అధికారులు అందరూ సమన్వయం తో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు సదానందం, చంద్రకళ, ఏసిపి లు మదు, పురుషోత్తం, సతీష్, డిపీఓ దేవకీ దేవీ, డిఎంఎచ్ఓ పల్వన్ కుమార్, ఏఓ అబ్దుల్ రహమాన్, మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ముస్లిం కమిటీ ల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్ ఫలితాలు విడుదల



నారాయణపేట ఫిబ్రవరి 22, (నగర నిజం ):ఫిబ్రవరి 2న జరిగిన పూసలపాడు టాలెంట్ టెస్ట్ ఫలితాలను జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు శనివారం జిల్లా కేంద్రంలో విడుదల చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు విభాగంలో టాప్ 10 మంది విద్యార్థుల పేర్లను ప్రకటించారు. ఈ సందర్భంగా డీఈఓ గోవిందరాజులు మాట్లాడుతూ పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించుట కోసం ఇలాంటి ప్రతిభా పరీక్షలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఇట్టి ప్రతిభ పరీక్షనుజిల్లావ్యాప్తంగా 120 పాఠశాలల నుండి 3750 మంది విద్యార్థులు పరీక్ష రాసినట్లు నిర్వాహకులు షేర్ కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ విద్యాసాగర్, సెక్టోరియల్ అధికారులు నాగర్జున రెడ్డి, నర్మద, శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి బాలాజీ సూపరింటెండెంట్ నరసింహారెడ్డి సీనియర్ అసిస్టెంట్ ఉదయభాను,జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్, తపస్ నాయకులు బాలరాజ్, నరసింహ, కిషోర్ కుమార్సీతారాములు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేయండి

- నూతన ఆలయ కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సూచన
- పోచారంలో శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం
- ఆలయ కమిటీ చైర్మన్ గా దాయి నరేష్ యాదవ్ నియామకం




ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 22 ( నగరనిజం ): శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని పోచారం గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్ళపల్లి చిన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుమ్మటి శ్రీశైలంల ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ గా దాయి నరేష్ యాదవ్, వైస్ చైర్మన్ గా పులికంటి వెంకటరాంరెడ్డి, డైరక్టర్లుగా పంది సుశీల మహేందర్, నల్లబోలు రంగారెడ్డి, కాటం కృష్ణగౌడ్, తదితరులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఎమ్మెల్యే, దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నూతన ఆలయ కమిటీ ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉండాలన్నారు. శ్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయం పురాతన చరిత్ర కలిగిన ఆలయం అన్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా ఆలయ అభివృద్ధి జరగాలన్నారు. ఆలయ అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు. ఆలయ చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలన్నారు. ఆలయ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. ఆలయ అభివృద్ధికి అందరూ సహకరించాలన్నారు. ఆలయ అభివృద్ధికి నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నూతన ఆలయ కమిటీ సభ్యులను ఎమ్మెల్యే మల్ రెడ్డి అభినంధించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్ దాయి నరేష్ యాదవ్ మాట్లాడుతూ... ఆలయ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. భక్తి,శ్రద్ధలతో ఆలయ అభివృద్ధికి పాటుపడతానని చెప్పారు. ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఆలయ కమిటీ సభ్యులతో కలిసి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి, గ్రామస్థులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అంతకుముందు ఎమ్మెల్యే ఆలయంలో శ్రీ లక్ష్మి నరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, వైస్ చైర్మన్ మాంకాల కరుణాకర్, పీఏసీఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్ళపల్లి చిన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుమ్మటి శ్రీశైలం, సీనియర్ నాయకులు తాళ్ళపల్లి వెంకటేష్, కాంగ్రెస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు పల్లె నరసింహ, సీఎచ్.శివ, దేవాదాయ శాఖ అధికారులు ప్రణీత్ కూమార్, శ్రీనివాస్ శర్మ, పంతులు కృష్ణమాచార్యులు, గోధాసు జంగయ్య, శ్రీను, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సికిందర్ రెడ్డి, వంగేటి తిరుమల్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.




# మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలి

- పరీక్షల ఫలితాల్లో ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణత సాధించాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ బ్యూరో/ నగర నిజం:మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలని లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.శనివారం , జిల్లాలోని. హవేలీ ఘన్పూర్ మండలం కేంద్రం మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాలుర పాఠశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లను, సరుకుల నిల్వ రిజిస్టర్లును, అకౌంట్ రిజిస్టర్లను పరిశీలించి, ఎప్పటికప్పుడు సక్రమంగా రిజిస్టర్ లను నిర్వహించాలని,ప్రతి రోజూ సమయపాలన ఖచ్చితంగా పాటించాలని సూచించారు.అలాగే సరుకుల నిల్వ గదిని పర్యవేక్షించి, కూరగాయలు, ఆకుకూరలు, బియ్యం బస్తాలను,గుడ్ల నాణ్యతను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు.అదే విధంగా వంట గదిని పరిశీలించి, పరిశుభ్రతా చర్యలను అనుసరించాలని, వండే విధానంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, ప్రతిరోజూ మెనూ ప్రకారం వంట చేయాలని, పోషకాలతో కూడిన శుచిరుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు.అనంతరం 9 వ తరగతి విద్యార్థులతో ముఖాముఖి అయ్యారు. వారికి అందించే భోజనం, తదితర సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వెనుక పడి ఉన్న ఏదేని సబ్జెక్టులపై ఎక్కువ శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ వాకిటి శ్రీహరికి వెంటనే మంత్రి పదవి ఇవ్వాలి



- బిసి ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి తిమ్మప్ప ముదిరాజ్ డిమాండ్

నారాయణపేట,ఫిబ్రవరి 22( నగర నిజం ): తెలంగాణ రాష్ట్రంలో మక్తల్ శాసనసభ సభ్యులు డాక్టర్ శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వాలి అయితే ఎన్నికల హామీ లో భాగంగా బీసీలకు మంత్రి పదవి ఇస్తానని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మక్తల్ సభలో సభ ముఖంగా అనడం జరిగింది అయితే పాలన మొదలుపెట్టి సంవత్సరం దాటి రెండవ సంవత్సరం కూడా అయిపోవడానికి దగ్గరకు వస్తున్న నేటి వరకు డాక్టర్ వాకిటి శ్రీహరికి మక్తల్ శాసనసభ సభ్యులు మంత్రి పదవి గురించి ఏ ఒక్కనాడు మాట్లాడిన పాపాన తెలంగాణ ముఖ్యమంత్రి పోలేదు కావున నేటికైనా తెలంగాణ రాష్ట్రంలో అత్యంత శాసనసభ్యులు సభ్యులలో డాక్టర్ వాకిటి శ్రీహరి ఒకరు కావున మంత్రి పదవి డాక్టర్ వాకిటి శ్రీహరి గారికి ఇవ్వాలని అలాగే ఇవ్వకపోయినా పక్షంలో తెలంగాణ రాష్ట్రంలో రాబోయే స్థానిక ఎలక్షన్లో అంటే సర్పంచులు మున్సిపాలిటీ తదితర ఎలక్షన్లలో బీసీలు కాంగ్రెస్ పార్టీకి ఎలా ఓట్లు వేస్తారని డిమాండ్ చేశారు కావున బీసీలపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి ప్రేమ ఉన్నట్లయితే వెంటనే డాక్టర్ వాకిటి శ్రీహరికి మక్తల్ శాసనసభ సభ్యులు మంత్రి పదవి ఇవ్వాలి అంటూ తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి తిమ్మప్ప ముదిరాజ్ డిమాండ్ చేశారు.

# శ్రీ చైతన్య స్కూల్‌లో విజ్ఞాన్ మేళా

## ముఖ్య అతిథిగా కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్



నాగోల్/నగరనిజం: నాగోల్ డివిజన్ పరిధిలోని శ్రీ చైతన్య స్కూల్ లో విజ్ఞాన్ మేళా (సైన్స్ ఫెయిర్) కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. "విద్యార్థులు కష్టపడి చదివి తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలి. ప్రతి ఒక్కరూ తమ లక్ష్యాన్ని చేరుకోవడానికి ప్రయత్నించాలి. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. చదువును ఇష్టంతో చదవాలికానీ కష్టంగా భావించకూడదు. అప్పుడే విజయాన్ని సాధించగలుగుతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ యంఈఓ రామారావు, స్కూల్ అడ్వైజర్ చక్రపాణి, వైస్ ప్రిన్సిపాల్ మమత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రదర్శనకు హాజరైన అతిథులు హర్షం వ్యక్తం చేశారు.




Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- రూ.10.50 కోట్ల రూపాయలతో రోడ్డు పనులకు శంకుస్థాపన



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 22 ( నగరనిజం ) : అభివృద్ధి,సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి శరవేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. శనివారం ఆదిభట్ల మున్సిపాలిటీ చింతపల్లిగూడ చౌరస్తాలో సీఆర్ఆర్ ఫండ్స్ కింద రూ.10.50 కోట్ల వ్యయంతో రోడ్డు పనులకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి వేగవంతంగా ముందుకు సాగుతుందన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఆరు గ్యారెంటీలు అమలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి,సంక్షేమం సాధ్యమని తెలిపారు. ప్రణాళిక బద్ధంగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. నాణ్యతతో కూడిన రోడ్లను వేయాలన్నారు. త్వరలో పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూధన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, కమీషనర్ బాలకృష్ణ, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు గౌని బాలరాజ్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ చెనమోని రమేష్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు డబ్బికర్ శ్రీనివాస్, మంకాల దాసు, ముత్యాల రాజశేఖర్ రావు, డాక్టర్ ఉక్కుల అశోక్, రాజు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్‌లో బీజేపీ ఎన్నికల ప్రచారంలో

## బి.యన్. రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి

## హయత్ నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి





బోధన్, ఫిబ్రవరి 23(నగరనిజం) : పట్టభద్రుల,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బోధన్ నియోజకవర్గంలో బీజేపీ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, హయత్ నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...బీజేపీ నాయకులు కరీంనగర్-అదిలాబాద్-మెదక్-నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. అంజిరెడ్డి చిన్నమైల్‌కి మొదటి ప్రాధాన్య ఓటు వేయాలని, ఆయనను భారీ మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు లిలివిష్ణువర్ధన్ రెడ్డి, రంగారెడ్డి అర్బన్ జిల్లా సెక్రటరీ పవన్ రెడ్డి, ఇతర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంజాపూర్ బ్లాక్ బోర్డ్ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా SCIACO శాస్త్ర ప్రదర్శన కిరణ్ చిన్నారుల వంట కళా ఉత్సవం









**తుర్కయంజాల్/నగరనిజం :** ఇంజాపూర్‌లోని బ్లాక్ బోర్డ్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు సైన్స్ మరియు వంట కళలో తమ ప్రతిభను ప్రదర్శించే అరుదైన అవకాశాన్ని అందించింది. ఈ స్కూల్‌లో SCIACO శాస్త్ర ప్రదర్శన మరియు కిరణ్ చిన్నారుల వంట కళా ఉత్సవం ఎంతో ఉత్సాహభరితంగా జరిగింది.

### కిరణ్ చిన్నారుల వంట కళా ఉత్సవం

ఈ ఆహార ఉత్సవంలో చిన్నారులు తమ వంట నైపుణ్యాలను ప్రదర్శించి, ఆరోగ్యకరమైన మరియు రుచికరమైన వంటకాలను తయారు చేసి చూపించారు. ముఖ్యంగా తేలికగా తయారుచేయగలిగే, రుచికరమైన మరియు పోషకాహారంతో కూడిన ఆహార పదార్థాలను ప్రదర్శించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రత్యేక అతిథులు విద్యార్థుల వంటకాలను ఆస్వాదిస్తూ, వారి సృజనాత్మకతకు మెచ్చుకున్నారు.

### SCIACO శాస్త్ర ప్రదర్శన

ఈ శాస్త్ర ప్రదర్శనలో విద్యార్థులు అనేక కొత్త ఆవిష్కరణలను ప్రదర్శించారు. ముఖ్యంగా పర్యావరణ హిత పరిశోధనలు, స్మార్ట్ సాంకేతికతలు, వినూత్న ఆవిష్కరణలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు సౌరశక్తి ఆధారిత యంత్రాలు, కృత్రిమ మేధస్సుతో పనిచేసే ప్రాజెక్టులు, పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడే పరిశోధనలు ప్రదర్శించారు. వీక్షకులు విద్యార్థుల సృజనాత్మకతను చూసి ఆశ్చర్యపోయారు.

### తల్లిదండ్రుల స్పందన

ఈ వేడుకను వీక్షించిన తల్లిదండ్రులు తమ ఆనందాన్ని పంచుకున్నారు. "మా పిల్లలు శాస్త్ర ప్రదర్శన ఆహార ఉత్సవంలో తమ ప్రతిభను ప్రదర్శించడం చూసి ఎంతో గర్వంగా అనిపించింది. ఇలాంటి కార్యక్రమాలు పిల్లల ఆలోచనా విధానాన్ని మెరుగుపరచడానికి, కొత్త నైపుణ్యాలను నేర్చుకోవడానికి దోహదపడతాయి.""విద్యార్థుల ప్రతిభను చూసి ఆశ్చర్యంగా అనిపించింది. వంట మరియు శాస్త్రీయ ప్రయోగాల్లో ఈ చిన్నారుల సృజనాత్మకత అద్భుతంగా ఉంది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాలకు నా అభినందనలు."

### పాఠశాల డైరెక్టర్ల అభిప్రాయాలు

బ్లాక్ బోర్డ్ పబ్లిక్ స్కూల్ డైరెక్టర్లు ఎన్. రామ్‌లాల్ ఎన్. ప్రవల్లిక గారు మాట్లాడుతూ:

"ఈ విధమైన కార్యాక్రమాలు విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించడమే కాకుండా, కొత్త విషయాలను నేర్చుకునే ఆసక్తిని పెంచుతాయి. పిల్లలు పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రాయోగిక జ్ఞానంను పొందటానికి శాస్త్ర ప్రదర్శన ఆహార ఉత్సవం ఎంతో ఉపయోగపడింది. తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల ప్రోత్సాహం వల్ల ఈ ఈవెంట్ విజయవంతంగా నిర్వహించగలిగాం."ఈ వేడుక విద్యార్థులకు గొప్ప అనుభవాన్ని అందించడమే కాకుండా, వారి భవిష్యత్తు అభివృద్ధికి దోహదపడే గొప్ప కార్యక్రమంగా నిలిచింది.



# అవంతి గ్రూప్ ఆఫ్ కాలేజీ ఆధ్వర్యంలో ఘనంగా ది హెచ్ఆర్ కంక్లా సమానవై వేడుకలు





హైదరాబాద్/ పెద్ద అంబర్పేట్,ఫిబ్రవరి 22( నగరనిజం) : అవంతి గ్రూప్ ఆఫ్ కాలేజీ ఆధ్వర్యంలో ది హెచ్ఆర్ కంక్లా సమానవై వేడుకలు పెద్ద అంబర్పేట్ లోని తార కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు, విద్యా రంగ నిపుణులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ వేడుకలకు జేఎన్టీయూ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు, అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ (ఇన్ఫోసిస్) అశోక్ కుమార్, టాలెంట్ యాక్టివేషన్ అండ్ ఫ్యాక్ట్ సెట్ వైస్ ప్రెసిడెంట్ అనుపమ రంజన్ ముఖ్య అతిథులుగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు ప్రస్తుత కార్పొరేట్ ప్రపంచంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, మారుతున్న టెక్నాలజీ మరియు మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని సూచించారు. అతిథులు విద్యార్థులకు హెచ్ఆర్ ప్రక్రియలు, ఉద్యోగ అవకాశాలు, ప్రస్తుత మార్కెట్ ట్రెండ్స్, ఇంటర్వ్యూ ప్రిపరేషన్, కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి అంశాలపై ప్రేరణాత్మక ఉపన్యాసాలు అందించారు. కార్పొరేట్ రంగంలో ఉన్న అవకాశాలు, మారుతున్న డైనమిక్స్, కెరీర్ ప్లానింగ్ గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అన్ని కోర్సుల విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రొఫెసర్లు, సిబ్బంది పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విద్యార్థులు ఉత్సాహంగా ఆస్వాదించారు. కార్యక్రమం ముగింపు సందర్భంలో, వివిధ అంశాలపై నిర్వహించిన చర్చా వేదికలలో భాగస్వామ్యమైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపక వర్గం, విద్యార్థులు కీలక పాత్ర పోషించారు. కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు.

